

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 28-7-2025 పేజీలు: 18

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




# హ్యాండ్లింగ్.. వెరీ లేట్..!

- పోర్టులో రోజుల తరబడి నిలిచిపోతున్న షిప్స్
- అస్తవ్యస్తంగా మారిన కార్గో హ్యాండ్లింగ్
- బెర్తులు కేటాయింపులో ట్రాఫిక్ సిబ్బంది నిర్లక్ష్యం
- వ్యవస్థలో లోపాలే కారణమంటూ కుంటిసాకులు
- కొత్త ట్రక్ పార్కింగ్ టెర్మినల్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్రేడర్లు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

నెల రోజుల క్రితం వరకూ మేజర్ పోర్టులతో పోటీ పడుతూ దూసుకుపోతున్న విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ).. ఇప్పుడు చతికలపడుతోంది. సరకు హ్యాండ్లింగ్‌లో వరుస రికార్డులు సష్టించిన పోర్టు.. ఇప్పుడు అదే సరకు రవాణా విషయంలో నీలి సముద్రమంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ట్రాఫిక్ విభాగ వైఖరి కారణంగా.. కార్గో హ్యాండ్లింగ్ కోసం బెర్తుల కేటాయింపుల్లో నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ట్రేడర్లు మొరపెట్టుకుంటున్నా.. తమకేమీ పట్టనట్లుగా పోర్టు అధికారులు వ్యవహరిస్తుండటంతో.. హ్యాండ్లింగ్ క్రమంగా కుంటుపడుతోంది.

ఒకే నెలలో అత్యధిక సరకు హ్యాండ్లింగ్.. ఏడాది వ్యవధిలో అత్యధికంగా కోల్ కోక్ దిగుమతి.. భారీగా క్రూడ్ ఆయిల్ నిర్వహణ.. కంటైనర్ల ఎగుమతిలో సరికొత్త రికార్డు.. రెండు మూడు నెలల క్రితం.. పోర్టు ఖాతాలో జమ అయిన రికార్డులివీ. సరకు రవాణా విభాగంలో.. దేశంలోని మేజర్ పోర్టుల్లో కొన్నింటికి సాధ్యం కాని రికార్డుల్ని సైతం తన ఖాతాలో జమ చేసుకున్న విశాఖపట్నం పోర్టు అథారిటీ.. ప్రస్తుతం నెమ్మదిస్తోంది. ట్రాఫిక్ సిబ్బంది నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం కారణంగా.. హ్యాండ్లింగ్ చాలా ఆలస్యంగా సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోర్టుకు చేరుకున్న కార్గో షిప్‌లకు సరైన బెర్తింగ్ ఇవ్వడంలో సంబంధిత విభాగాధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా.. వచ్చిన షిప్‌లు బెర్తింగ్ కాకపోవడం.. సరకు గోదాములకు చేరుకోకపోవడం.. కొత్త షిప్‌లకు బెర్తులు దొరక్కపోవడంతో.. పోర్టులో గజిబిజి వాతావరణం నెలకొంది.

### రెండు మూడు రోజులైనా..

ఇటీవల కాలంలో.. రెండు మూడు రోజులైనా సరకుతో వచ్చిన షిప్‌లకు బెర్తులు ఇవ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. షిప్ వచ్చిందనీ.. హ్యాండ్లింగ్ చేసుకునేందుకు అవకాశం (తరువాయి 2వ పేజీలో)

ఆండ్ర రిజర్వాయర్

# నీరు విడుదల

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి



**విజయనగరం, జూలై 27, మేజర్ న్యూస్:** సాలూరు, గజపతినగరం నియోజక వర్గాలకు చెందిన భూములకు సాగునీరు అందించే ఆంద్ర జలాశయం నుంచి అధికారులు ఆదివారం నీరు విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉమ్మడి సంధ్యారాణి పాల్గొని బటన్ నొక్కి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత (తరువాయి 4వ పేజీలో)

# 15 నెలల పాలనలో యధేచ్ఛగా భూదోపిడీ

### గుడివాడ అమర్‌నాథ్ ధ్వజం



**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములకు కస్టోడియన్‌గా నిలవాల్సింది పోయి, తమకు కావాల్సిన వారికి కూటమి ప్రభుత్వం కారుచౌకగా కట్టబెడుతోందని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కంచె చేను మేస్తున్న తరహాలో వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై కచ్చితంగా ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనపై మాట్లాడుతూ... నాలుగో దఫా సీఎం అయిన చంద్రబాబు హయాంలో సింగపూర్ నుంచి (తరువాయి 2వ పేజీలో)

### నేడు కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు

# మంత్రి అనగాని



**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రానున్నారు. జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తరఫున డి.ఆర్.ఓ. బి. హెచ్. భవానీ శంకర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.



### విశాఖ పెద్దాసుపత్రిపై కూటమి ప్రభుత్వం

# నిర్లక్ష్యం

- కేజీహెచ్ కార్డియాలజీకి వాసుపల్లి 20,000 విరాళం
- 500 కోట్లతో నాడు జగనన్న కేజీహెచ్ రూపురేఖలు మార్చారు!
- కార్డియాలజీకి 3 కోట్లు కూడా కేటాయించలేరా? బాబు
- పేదల ఆరోగ్యం అంటే ఇంత నిర్లక్ష్యమా!
- తక్షణమే విశాఖ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి!
- వినూత్న నిరసనలో వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, జూలై 27, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఉత్తరాంధ్ర పేదల పెద్ద ఆసుపత్రి కింగ్ జార్జ్ ఆసుపత్రి లో కార్డియాలజీ విభాగం పూర్తిగా నిర్వీర్యం చేసేసారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# హ్యాండ్లింగ్ వెరీ లేట్.!

కల్పించాలని ట్రేడర్లు అడిగే వరకూ ట్రాఫిక్ విభాగాధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇటీవల గుజరాత్ నుంచి వచ్చిన ఓ అధికారి.. ఈ వ్యవహారాల్ని పూర్తిగా విస్మరించేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టివడోర్లకు అందుబాటులోకి రావడం లేదనీ.. ఆయన లేకపోవడంతో.. దిగువ స్థాయి సిబ్బందికి అడుగుతున్నా సరైన స్పందన రావడం లేదంటూ వాపోతున్నారు. ఫలితంగా తీవ్ర నష్టాల్ని చవి చూస్తున్నామంటూ స్టివడోర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ట్రాఫిక్ విభాగంలో ఈ తరహా ఇబ్బందులు ఎప్పుడూ ఎదుర్కోలేదని స్టివడోర్స్ చెబుతున్నారు. ట్రాఫిక్ నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం కూడా పోర్టు విస్మరించడం విస్మయానికి గురి చేస్తోందని ఆరోపిస్తున్నారు.

### కొత్త చిక్కులు తెచ్చిన ట్రక్ పార్కింగ్ టెర్మినల్..

ఈ ఏడాది సరకు హ్యాండ్లింగ్ 90 మిలియన్ మెట్రిక్ టన్నులు దాటాలంటూ పోర్టు చైర్మన్ లక్ష్యాన్ని నిర్దేశించినా.. ఆ పరిస్థితులు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా పోర్టు ఇటీవల రూ.40 కోట్ల వ్యయంతో అందుబాటులోకి తీసుకొచ్చిన ట్రక్‌పార్కింగ్ టెర్మినల్ కారణంగా.. ట్రేడర్లు ఇక్కట్లు పడుతున్నారు. ఈ టెర్మినల్ పోర్టుకి లాభాలు తీసుకొస్తుందే తప్ప.. సరకు రవాణాకు పెద్దగా ఒరిగిందేమీ కనిపించడం లేదు. పోర్టు ఏరియాకు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఈ ట్రక్ టెర్మినల్ ఉంది. ఒక ట్రక్‌ని పార్కింగ్ చేయాలంటే రోజుకు రూ.150 వరకూ ట్రేడర్లు చెల్లించాల్సి ఉంటుంది. సరకు ఎగుమతి, దిగుమతి చేసుకోడానికి పోర్టుకు ట్రక్ వెళ్లాలంటే.. కచ్చితంగా టెర్మినల్ నుంచే బయల్దేరాలి. అయితే.. బెర్తింగ్ విషయంలో ట్రాఫిక్ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం వల్ల.. రెండు మూడు రోజులు టెర్మినల్‌లో ట్రక్‌లు ఉండాల్సి వస్తోంది. ఫలితంగా.. ఒక్కో ట్రక్‌కు రూ.450 వరకూ చెల్లించడంతో పాటు 16 కిలోమీటర్ల మేర డీజిల్ అదనపు భారంగా మారుతోంది. ఈ కారణంగా.. వచ్చిన లాభాలన్నీ.. పోర్టుకే జమ చేయాల్సి వస్తోందంటూ స్టివడోర్స్ వాపోతున్నారు. మౌలిక సదుపాయాలపైనా కనీస దష్టి సారించడం లేదనీ.. ఈ వ్యవహారాల్ని డిప్యూటీ చైర్మన్ దష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా.. ఆయన పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ విభాగంపై చైర్మన్ దష్టిసారిస్తే తప్ప.. పోర్టు బాగుపడదని విమర్శిస్తున్నారు. ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే.. స్టివడోర్స్ అంతా.. పక్కనే ఉన్న గంగవరం పోర్టు వైపు అడుగులు వేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# 15 నెలల పాలనలో యథేచ్ఛగా భూదోపిడీ

రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల కన్నా.. ఇక్కడ దోచుకుని సింగపూర్ లో దాచుకున్నదే ఎక్కువని తేల్చి చెప్పారు. గడిచిన 15 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ భూములను తమ మనుషులకు, తమకు నచ్చిన సంస్థలకు పప్పుబెల్లాల్లా కేటాయిస్తున్నారు. తమ అనుయాయులకు ప్రభుత్వ భూములు కేటాయించడం మీద ఉన్న తాపత్రయం ప్రజలకిచ్చిన హామీల అమల్లో లేకుండా పోయింది. జూలై 24న జరిగిన కేబినెట్ భేటీలో విశాఖపట్నంలో అత్యంత విలువైన రూ.3వేల కోట్ల భూములను కారుచౌకగా తమకు కావాల్సిన రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబెట్టారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నాన్ని ఐటీ కేంద్రంగా హైదరాబాద్ తో ధీటుగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఐటీహిల్స్ లో నగర నడిబొడ్డున విలువైన భూములను వాటికి కేటాయించాలని నిర్ణయించారు. తద్వారా ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానించాలన్న ఆలోచన చేశారు. అనంతరం వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కూడా జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన 2019-24 మధ్యలో బీచ్ ఐటీ డెస్టినేషన్ గా అభివృద్ధి చేసేందుకు ఇన్ఫోసిస్, రాన్ స్టాడ్, డబ్ల్యూఎన్ ఎస్ లాంటి సంస్థలను తీసుకుని వచ్చారు. కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితులను కూడా అధిగమించి.. వర్క్ ఫ్రమ్ హోం కల్చర్ ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న దశలో.. దిగ్గజ సంస్థలతో మాట్లాడి విశాఖ కేంద్రంగా వారి కార్యకలాపాలను ప్రారంభించేలా చేశాం. ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన దాదాపు 22 నెలల కాలంలో ఇన్ఫోసిస్ సంస్థ 1000 మందితో ప్రారంభించేలా కృషి చేశాను. మిగిలిన ప్రాంతాల్లో కూడా వివిధ సంస్థల ఏర్పాటు చేసేలా చేసాం.

### ఐటీలో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా.?

గడిచిన 15 నెలలుగా ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు విశాఖపట్నంలో ఒక్కరికైనా ఐటీలో ఉద్యోగం కల్పించారా ఏడాది క్రితం టీసీఎస్ వస్తుందని చెప్పారు. ఆరు నెలల క్రితం టీసీఎస్ కు 99 పైసలకే ఎకరా చొప్పున 20 ఎకరాలు కట్టబెట్టారు. టీసీఎస్ ముసుగులో ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఇన్ కార్పోరేట్ అయిన ఉర్సా అనే ఊరూ పేరూ లేని కంపెనీకి రూ.3వేల కోట్ల ఖరీదు చేసే 60 ఎకరాల భూమిని కారుచౌకగా కట్టబెట్టారు. ఆ సంస్థకు కార్యాలయం లేదు, ఉద్యోగులూ లేరు. సంస్థ టర్నోవరూ లేదు. ఏమీ లేకుండానే గత ఏప్రిల్ లో సుమారు 60 ఎకరాలు కేటాయించారు. అది మర్చిపోక ముందే తాజా కేబినెట్ మీటింగ్ లో మరో మూడు, నాలుగు సంస్థలకు ఎకరా రూ.30 నుంచి రూ.40 కోట్లు ఖరీదు చేసే మరో 60 ఎకరాలు భూమిని ఎకరా రూ.50 లక్షలు, రూ1 కోటి చొప్పున ఐటీ సంస్థలకు కాకుండా రియల్ ఎస్టేట్ సంస్థలకు కేటాయించారు.

### ఇవి కచ్చితంగా క్విడ్ ప్రో కో కేటాయింపులే

పూణే, బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ చేసే సత్వా కంపెనీకి కేటాయించారు. తెలంగాణా ప్రభుత్వం నానక్ రామ్ గూడలో వేలం వేస్తే వందలాది కోట్ల రూపాయలతో వేలంలో భూములను దక్కించుకునే రియల్ ఎస్టేట్ సంస్థలకు ఏ ప్రాతిపదికన కూటిమి ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇది కేవలం క్విడ్ ప్రో కో మాత్రమే. వారి నుంచి లంచాలు తీసుకుని భూములు కేటాయించారు. టీసీఎస్ లాంటి సంస్థలకు భూములు కల్పించడంలో కనీసం ఓ అర్ధం ఉంది. ఉద్యోగాలు వస్తాయన్న భరోసా అయినా ఉంటుంది. అలా కాకుండా సత్వా, కపిల్ లాంటి రియల్ ఎస్టేట్ సంస్థలకు ఏ విధంగా రూ.50 లక్షలు, రూ.1 కోటి ఖరీదు చేసే భూములు కేటాయిస్తారు. ఇందులో కచ్చితంగా చీకటి ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాం. కేవలం ముడుపుల కోసమే విశాఖలో అత్యంత ఖరీదైన భూములను మీ అనుయాయులకు, తాబేదార్లకు, అనుచరులకు కట్టబెడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ఇలా చేయడం అత్యంత దురదృష్టకరం. ఇన్ని భూముల పందేరం చేసిన మీరు 15 నెలల్లో ఒక్క ఉద్యోగ అవకాశం అయినా కల్పించారా.? పైగా స్టీల్ ప్లాంట్ లోనే 5 వేల ఉద్యోగులను తొలగించారు. ఫలానా సంస్థ వచ్చింది, ఉద్యోగాలు ఇచ్చామని చెప్పలేని కూటిమి ప్రభుత్వం.. రూ.5- రూ.6 వేల కోట్ల ఖరీదు చేసే భూములను ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా కారుచౌకగా కనీసం రూ.50 కోట్లు ఆదాయం కూడా రాకుండా కట్టబెట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తుంది.

### లులూ చీకటి ఒప్పందం

లులూ గ్రూపుకు కూడా గతంలో మేం చెప్పాం. నగర సరిహద్దుల్లో భూములు కేటాయిస్తామని చెప్పాం. వాళ్లు ఆర్కే బీచ్ దగ్గర కావాలని పట్టుబట్టారు. ఈ రోజు లులూ సంస్థను ముఖ్యమంత్రి ఊరేగిస్తున్నారు. మరోవైపు మలేషియాతో పాటు ఇతర దేశాల్లో ఉన్న లులూ మాల్స్ కార్యకలాపాలు అన్నీ నిలిచిపోతున్న పరిస్థితి. అయినా విశాఖపట్నం, అమరావతిలో భూములు కేటాయిస్తున్నారంటే మీకున్న చీకటి ఒప్పందాలు ఏమిటి ఉత్తరాంధ్రా ప్రజలు మీరు చేస్తున్న భూ పందేరాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటినీ కప్పిపుచ్చుకోవడానికి మరలా పబ్లిసిటీ స్టంట్ కు తెరతీశారు. రాష్ట్రంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదే. ఆ భూములకు సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వమే ఈ రకంగా భూ పందేరాలు చేయడం సరికాదు. ప్రభుత్వం కంచె చేను మేసిన తరహాలో వ్యవహరిస్తోంది. చిన్న చిన్న సంస్థలే ఎకరా రూ.5 నుంచి రూ.10 కోట్లకు భూములు కొనుక్కుంటుంటే... సత్వా లాంటి పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థలకు మాత్రం కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారు. ఇదే సత్వా తెలంగాణా ప్రభుత్వ వేలంలో హైదారాబాద్ లో నియోపోలీస్ లో ఎకరా రూ.50 కోట్లకు కొనుగోలు చేసింది. ఏపీకి తెలంగాణాకి ఏంటి ఈ తేడా.? వీటన్నింటికీ కూటమి ప్రభుత్వం కచ్చితంగా ప్రజలకు సమాధానం చెప్పాలి. లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలతో కలిసి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం చేస్తుందని గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు.

# విశాఖ పెద్దాసుపత్రిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్డియాలజీలో గుండె చికిత్సకు అవసరమైన యంత్రాలు తక్షణమే కేటాయించాలని కోరుతూ వాసుపల్లి కేజీహెచ్ వినూత్న నిరసన చేపట్టారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పీవీఎన్ మాధవ్ మాస్కుల ధరించివేసి భిక్షాటన చేయించారు. నిధుల్లేక ఏడు నెలలుగా పేదలకు గుండె శస్త్ర చికిత్సలు నిలిచిపోయిన ఉన్నతాధికారులు కళ్ళు మూసుకున్నారంటే చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మూడు కోట్ల రూపాయల విలువైన యంత్రాలు పాడైపోతే ఇప్పటివరకు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. తన సొంత నిధులతో 20వేల రూపాయలు విరాళం అందిస్తూ, పారిశ్రామికవేత్తల సిఎస్ఆర్ నిధులు,ఎంపీ నిధులు కేజీహెచ్ కార్డియాలజీ విభాగానికి అందించాలని వాసుపల్లి విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి క్రిష్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రామానంద్,జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్రభరత్ తదితరులతో కలిసి సామాజిక బాధ్యతగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి రూ.20వేల చెక్కును అందజేశారు. అనంతరం వాసుపల్లి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యం అందించే కేజీహెచ్లో యంత్రాల కొరత ఏర్పడిందని. గత ఆరు నెలలుగా కార్డియాలజీ విభాగంలో హార్ట్‌లంగ్ మిషన్, టెంపరేచర్ కంట్రోలర్ మిషన్ పనిచేయకపోవడంతో ఎంతో మంది పేదలకు ఆయా ఆపరేషన్లు చేయించుకోలేక పేదలు మృత్యువాత పడ్డారన్నారు. అవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పేదోడి ఆరోగ్యంపై కనికరం చూపలేదని, కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా మూడు కోట్ల నిధులు మంజూరు చేయలేకపోయిందన్నారు. కనీసం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విశాఖలో పేరొందిన సంస్థల నుంచి నిధుల సేకరించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యా..వైద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసాడనడానికి ఇదే నిదర్శనమన్నారు. గత వైఎస్సార్ సీపీ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం కేజీహెచ్ను 500 కోట్లతో అభివృద్ధి బాట పట్టిస్తే..కేవలం రూ.3 కోట్ల నిధులు విడుదల చేయలేక కూటమి ప్రభుత్వం పేదోడి ప్రాణాలు బలిగిందని చెప్పారు. ఇంత జరుగుతున్నా.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిఐ సెక్రెటరీ దశమంతుల చిన్ని, జిల్లా ఆర్టిఐ అధ్యక్షుడు వడ్డాది దిలీప్, వార్డు అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు, పీతల వాసు, ముత్తా బత్తుల రమేష్, రాజారెడ్డి, తోట పద్మావతి, కనకా రెడ్డి, చెన్నా జానకిరామ్, ముజీబ్ ఖాన్, బీసెట్టి ప్రసాద్, బుడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆకుల శ్యామ్, గాలి పార్వతి, కొణతాల కృష్ణవేణి, తాడి రవితేజ, కోరాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అడవులను కార్పొరేట్లకు దోచి పెట్టడానికే

# కగార్ ఆపరేషన్: ప్రసాద్

**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** దేశంలో తొమ్మిది కోట్ల ఎకరాల్లో ఉన్న అడవులను కార్పొరేట్లకు ధారా దత్తం చేయడానికి ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం అమలవు చేస్తుందని ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ప్రసాద్ ధ్వజమెత్తారు. విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక నాయకుడు చలసాని ప్రసాద్ 10వ వర్ధంతి సభను నగరంలోని ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించారు. విరసం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చలసాని ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాంతి చర్చలు-విప్లవ పంథా పై జరిగిన సెమినార్ లో భాగంగా కగార్ ఆపరేషన్ దేశ ప్రజలకు ఎందుకు శత్రువు? అనే అంశంపైప్. పి. ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని కగార్ ఆపరేషన్ నిర్వహిస్తూ చట్ట విరుద్ధంగా మావోయిస్టులపై, ఆదివాసీలపై మారణకాండ సృష్టిస్తున్నారని తెలిపారు. వి రసం కార్యదర్శి రివేరా మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ మూడు నెలల పాటు కాపిల్పుల విరమణకు పాటించిందని



తెలిపారు. శాంతి చర్చలు జరగాలని కేంద్రానికి లేఖలు పంపిన పట్టించుకోకుండా హత మారుస్తూనే ఉన్నారన్నారు.శాంతి చర్చలు కేవలం మావోయిస్టులు రక్షణ కోసం కాదని దేశం కోసం,అటవీ సంపద కార్పొరేట్ల పాలు కాకుండా కోసం మాత్రమే అన్నారు.ఆదివాసీ సమాజాన్ని అంతం చేసే కుట్ర సాగుతుందని ఇలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా దేశంలో ఉన్న విప్లవకరం శక్తులన్నీప్రజాస్వామిక వాదులు ఏకమై ఐక్య సంఘటనలతో ముందుకు సాగాలన్నారు. చలసాని ప్రసాద్ జీవితం-తాత్వికత పై ప్రజాస్వామ్య రచయితల వేదిక నాయకురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ మానవ జీవన క్రమమే తాత్వికతని చలసాని ప్రసాద్ చెప్పేవని పేర్కొన్నారు. సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. 1995లో విశాఖపట్నంలో జరిగిన ఒక మీటింగ్ లో ప్రముఖ రచయిత సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆ మూలన ఉన్న వ్యక్తి మూలపురుషుడని చలసాని ని ఉద్దేశించి సంభోదించారన్నారు. మహాకవి శ్రీశ్రీ,, కొడవటిగంటి కుటుంబరావు సంపుటాలను తీసుకురావడంలో చలసాని కృషి ఎంత ఉందని పేర్కొన్నారు.సాహిత్య సభల్లో గురజాడ, జాషువా, వేమన ఉద్దేశించి ఉదహరించి ఎక్కువగా చలసాని ప్రసాద్ మాట్లాడేవారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మానం ఆంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవిత కాలం అంతా నిబద్ధతతో పనిచేసిన మహా మనిషి చలసాని ప్రసాద్ అని కొనియాడారు.ప్రజల విముక్తికి సోషలిజం ఒకటే మార్గం పేర్కొన్నారు . అధ్యక్షత వహించిన విరసం సీనియర్ నాయకుడు సి. ఎస్. ఆర్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు అరసవెల్లి కృష్ణ మాట్లాడుతూ జైలు లేని దేశం, తాళాలు లేని ఇల్లు, పరీక్షలు లేని పాఠశాల చలసాని కోరిక అని తెలిపారు. ప్రజాసాహిత్యాన్ని ప్రజల దగ్గర చేర్చడం ఆయనకాయనే సాటి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్మ,కవి మౌళి, పిఓడబ్ల్యూ లక్ష్మి, మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కె. పద్మ, లలిత తదితరులు చలసానితో తమకున్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రాణాలకు అర్పించిన వందలాది మంది విప్లవ కారులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు, ప్రజా కళా మండలి, అరుణోదయ సంస్థలు కళా ప్రదర్శనలిచ్చారు.




## ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం చంద్రబాబుతోనే సాధ్యం

### - కర్రి సాయికృష్ణ



**మునగపాక, జూలై 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా అక్కడి నాయకులకు గౌరవం కల్పించడంలోనూ తెలుగుదేశం పార్టీనే ముందుందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణతెలిపారు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయని అన్నారు.ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన పి.అశోక్ గజపతిరాజు కి గోవా గవర్నర్ పదవిని రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడు ని కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయన్నారు.అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు.గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , నారా లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని, ఉత్తరాంధ్ర ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శనమని కర్రి సాయికృష్ణ వివరించారు.ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు పెంటకోట విజయ్ , పెంటకోట శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 27, మేజర్‌న్యూస్:** స్థానిక గౌరీ గ్రంథాలయం హాల్లో జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం సమావేశమును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా 2024 జనవరి నుండి 2025 జూన్ నెలల మధ్య పదవీ విరమణ పొందిన (రిటైర్ అయిన) సుమారు 30 మంది అనకాపల్లి జిల్లా పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సన్మాన కార్యక్రమము నిర్వహించారు. అనంతరం అనకాపల్లి జిల్లా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సంఘ రాష్ట్ర కోశాధికారి సి వివి సత్యనారాయణ, రాష్ట్ర పరిశీలకులుగా, గోపాల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షులు ఏ.వి. హెచ్. శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఆళ్ల శేఖర్ , కోశాధికారిగా నాగేంద్ర, స్టేట్ కౌన్సిల్ మెంబర్లుగా ఎమ్మెస్ ప్రసాద్, కేఆర్ఎస్ నాయుడు, ఏ వరాహమూర్తి లను ఎన్నుకున్నారు. అలాగే కమిటీలోని మిగిలిన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉప విద్యా శాఖ అధికారి పొన్నాడ అప్పారావు, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ పి శ్రీధర్ రెడ్డి, డిసిఈ బోర్డు చైర్మన్ సిహెచ్ సత్యనారాయణ, సాయిబాబా, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కోశాధికారి సి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ రంగంలో విద్యా విధానాన్ని బలోపేతం చేయాలని కోరారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారుల బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలని, బోధనేతర విధుల నుంచి పూర్తిగా ప్రధానోపాధ్యాయుల్ని విముక్తులను చేయాలని కోరారు. అన్ని ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ ఆపరేటర్, గుమస్తా పోస్టులను మంజూరు చేయాలన్నారు. బకాయి ఉన్న డి ఏ లు, ఇతర చెల్లింపులను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన వేతన సవరణ సంఘాన్ని నియమించి ముందుగా ఐ ఆర్ ని ప్రకటించాలని ఆయన కోరారు. అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాలని కలిసిన రైతులు



**అనకాపల్లి ప్రతినిధి, జులై 27, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ ని చెర్లోపలి ఖండం వి యమ్ ఆర్ డి ఏ లేఔట్ కు ల్యాండ్ పులింగ్ లో భూములు ఇచ్చిన రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాదాపు రెండు దశబ్దాలుగా పరిస్కారం కానీ సమస్యగా మిగిలిపోయిన చెర్లోపలి కండం భూముల వ్యవహారాన్ని మీరు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పరిష్కరిస్తారు అని మేము అనుకోలేదు అని అందుకు తమకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు,భూములు అప్పచెప్పి అభివృద్ధి జరగక ఆలా అని పంట పండించలేక, తిరిగి తీసుకోను లేక అవసరానికి ఆ భూమి మాకు ఉపయోగ పడక చాలా ఇబ్బందులు పడ్డాము అని,18 ఏళ్లుగా భూములు ఇచ్చి మేము ఉన్న సమయంలో మళ్ళీ ఆ భూములు అభివృద్ధి చేయగా వచ్చే భూమిని మా పిల్లలకు అందిస్తాము అని కలలో కూడా ఊహించలేదు అని, చెప్పినట్లుగా సమస్యను పరిస్కారం చేయడం మీకే దక్కింది అన్నారు, వీలు ఐనంత త్వరలో అభివృద్ధి పనులు మొదలు పెడితే మిగిలిన రైతులు కుడా భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు,రామకృష్ణ రైతులతో మాట్లాడుతూ ఈ సమస్యను చెప్పిన వెంటనే పునరాలోచన చేసి కాబినెట్ ఆమోదం తెలిపిన కూటమి ప్రభుత్వనికి మీరు అందరు కృతజ్ఞతలు తెలపాలి అన్నారు త్వరలోనే విఎంఆర్డిఏవీసీ మరియు అధికారులుతో జరిగే సమావేశంలో మిగిలిన అన్ని విషయాలు చర్చిద్దాం అని అన్నారు, విశాఖపట్నం లోని ప్రధాన ప్రాంతాలకి ఏ మాత్రం తీసిపోకుండా ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అని, అక్కడ ఉండే పంట కాలువలను వాటి షిల్ట్ ఏరియాలను పార్కుల వలే సుందరంగా తీర్చి దిద్దుదాం అని అన్నారు, రైతుల అందరికి మేలు చేసే ప్రభుత్వం కూటమి అని మీ అందరికి మరలా మంచి రోజులు వచ్చాయి అని అన్నారు.

## బాబు షూటి మోసం గ్యారంటీ వైఎస్ఆర్ పార్టీ సమావేశం



**అచ్చుతాపురం, జులై 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు లిబొడ్డేడ ప్రసాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజవర్గం రాంబిల్లి మండలం విస్తృత స్థాయి సమావేశం బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం మండలం పార్టీ అధ్యక్షుడు కిషోర్ రాజు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు యలమంచిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యు.వి.రమణమూరి రాజు(కన్నబాబు),వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాజీ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజల తరఫున మేము పోరాడతాం, మిమ్మల్ని ప్రశ్నిస్తాం...మీరిచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ...ప్రజల్లోనికి వెళతాంబిఎన్నికల ముందు చంద్రబాబు,పవన్ సంతకాలు చేసి బాండ్లు పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను నెరవేరుస్తామని...ప్రగల్బాలు పలికారు బి. అధికారం చేపట్టి ఏడాది గడిచినా.హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారుబి..హామీలపై నిలదీసిన వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారు...చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు బి.మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇక్కడ మేము సిద్ధంగా లేము అని పేర్కొన్నారుబి.ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజవర్గ యువజన అధ్యక్షులు సింయిద్రి బుజ్జి,రాంబిల్లి మండలం యువజన అధ్యక్షులు ధూళి వెంకీ, వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు,కౌన్సిలర్లు, ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీలు,సర్పంచ్లు,వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ కుమార్ చేతుల మీదుగా
## ప్రశంసపత్రం అందుకున్న అరుణ



**కశింకోట, జూలై 27, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ( ఈ.వీ.సి ) విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అనకాపల్లి జిల్లా బి.అర్.సీ కేంద్రం నిర్వాహకులు కుంద్రాపు అరుణ అందుకున్నారు. ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడే ద్రావణాలు, కషాయాలు తయారీ చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నందుకు గాను రాష్ట్ర స్థాయిలో జరిగిన గుంటూరులో రైతు సాధికార సంస్థ ( అర్.వై.ఎస్.ఎస్) శిక్షణ కార్యక్రమంలో ప్రశంస పత్రం అరుణ అందుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఆంధ్ర రిజర్వాయర్ నీరు విడుదల

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి



ఇస్తున్నదని తెలిపారు. వ్యవసాయం అభివృద్ధికి, సాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఆంధ్ర గ్రామంలో నిర్మించిన జలాశయం సాగునీటితోపాటు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ రిపేర్లు, అభివృద్ధి పనులకు రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంధ్ర జలాశయం పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మొదటిసారిగా పెన్షన్లు ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నాలుగు వేల రూపాయలకు పెన్షన్లు పెంచి అందిస్తుందని తెలిపారు. అనేక వర్గాల వారికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రైతుల భద్రత కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఎకరానికీ నీరు చేరేలా అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తల్లికి వందనం అందించామని, మెగాడిఎస్సి, ఒకటవ తేదీన పెన్షన్లు మంజూరు అమలు చేస్తున్నామని, ఆగస్టు 15 తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ అందిస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గోవా గవర్నర్ గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజుకు మంత్రులు సభాముఖంగా అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ కలిగి, ప్రజా సేవకే అంకితమై, రాజకీయాల్లో ఆదర్శ ప్రాయుడైన వ్యక్తి అని కొనియాడారు. నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి కోట్ల ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, జూలై 27, మేజన్ న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేదలను మానవీయ కోణంలో ఆర్థికంగా ఆదుకుంటున్న కోట్ల రఘు తాజాగా మహనీయుల విగ్రహాలకు కూడా ఆర్థిక సాయం చేయాలన్న ఆలోచన కోట్ల మదిలో మెదగడంతో పలు విగ్రహాల కూడా రఘు ఆర్థిక సహాయాన్ని చేస్తూనే ఉన్నారు. మొదట తన స్వగ్రామైన కొవ్వాడ అగ్రహారంలో హరిజనవాడకు తన సొంత సొమ్ముతో అంబేద్కర్ విగ్రహంతో పాటు పార్కింగ్ నందనవనాన్ని తలపించే విధంగా అభివృద్ధి చేసిన జనసేన నాయకుడు, స్థానిక సర్పంచ్ కోట్ల రఘు తాజాగా కామవరం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సాయం చేయాలంటూ స్వగ్రామంలో ఉన్న కొవ్వాడలో కోట్ల రఘును ఆదివారం కలిశారు. దీనితో యువజన సంఘం యువకుల సేవాస్ఫూర్తిని అభినందించి అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయంగా రూ. 15000 అందించి తన దాతృత్వాన్ని రఘు చాటుకున్నారు.




## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన




**బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి మండలంలో బంకురువలస గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈయన తో పాటు బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, అల్లు కిషోర్, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, కెఎస్ఎస్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యంకి 135 వ జయంతి వేడుకలు



**తెర్లాం, జూలై 27, మేజర్ న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య 135 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అయ్యంకి వెంకట రమణయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిహెచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వెంకటరమణయ్య సేవలు మరువలేనివని గ్రంథాలయ ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించి గ్రంథాలయ స్థాపనకు కృషిచేసిన మహానుభావుడని పేర్కొన్నారు ఈయనకే పద్మశ్రీ బిరుదునిచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించిందని గ్రంథాలయ సర్వస్వం అనే మాసుపత్రికను ప్రారంభించినట్టు ఆయన అన్నారు. అలాగే గ్రంథాలయం ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని అందించే దేవాలయంగా భావించి గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నెమలాం ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కే విష్ణు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు

## నేడు 9 పంచాయితీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం: ఉప్పాడ



**పూసపాటిరేగ/భోగాపురం, జూలై 27, మేజర్ న్యూస్:** భోగాపురం మండలంలోని తొమ్మిది పంచాయతీలలో వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు మండల వైకాపా సమన్వయకర్త ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డు కంద అప్పలనాయుడు పాల్గొననున్న ఈ ప్రచార కార్యక్రమం చాకివలస, భోగాపురం, నందిగాం, ముంజేరు, చేపల కంచేరు, రామచంద్ర పేట, చెరుకుపల్లి, గుడివాడ, రాజపులోవ పంచాయితీలలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైకాపా మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## నగరపంచాయతీ మరింత అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే లోకం



**నెల్లిమర్ల, జూలై 27, మేజర్ న్యూస్:** నగరపంచాయతీ మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఏడోవార్డు కీర్తి వీధిలో సీసీ రహదారి నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. అఖండ మెజారిటీతో తనను నియోజకవర్గ ప్రజలు గెలిపించారని చెప్పారు. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో ప్రతిగడప తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని తెలిపారు. నగరపంచాయతీలో సీసీ రహదారులు, కాలువలు తాగునీటి సమస్యలు ఉన్నాయని గుర్తించామన్నారు. నగరపంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు మునిసిపల్ శాఖ మంత్రి నారాయణని నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తే రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారని చెప్పారు. అలాగే రూ.39.లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయని తెలిపారు. వీటిని నగరపంచాయతీలో 20 వార్డులకు అభివృద్ధి పనులు కోసం రూ.10 లక్షలు చొప్పున కేటాయించినట్లు చెప్పారు. ముందుగా అధ్వానంగా ఉన్న సీసీ రహదారులు నిర్మాణం చేపట్టాలని తాను సూచించానని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని తెలిపారు. నగరపంచాయతీలో కొంత ఫారెస్ట్ ఏరియా ఉండడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. పంచాయతీ నుంచి నగరపంచాయతీగా మార్పు చేయడం వల్ల అభివృద్ధికి దూరంగా ఉందని మరిన్ని నిధులు కావాలని మునిసిపల్ మంత్రికి మళ్లీ విన్నవించామని వెల్లడించారు. నగరపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లెటర్ పెట్టినట్లు చెప్పారు. వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డుని ఎంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. నగరపంచాయతీలో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధిని నెక్సట్ లెవెల్ కి తీసుకెళతామని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ జయరాం, చైర్ పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, నాయకులు చనమల్లు వెంకటరమణ, రవ్వానాని, అప్పికొండ రవికుమార్, గంటా సత్యనారాయణ, పాండ్రింకి సత్యనారాయణ, కరిమజ్జి గోవిందరావు, ఎంఎం నాయుడు, గదల అచ్చింనాయుడు, చందక సంతోష్, బంగారు భాను ప్రకాష్, వంగా కన్నారావు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అటకెక్కింది: శంభంగి



**బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలు అటకెక్కిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పల నాయుడు తెలిపారు.
ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 7వ వార్డులో శంభంగి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. రైతులు కు సరిపడా ఎరువులు అందడం లేదని చెప్పారు. ఎరువులు కోసం రైతులు క్యూలో నిలబడి ఉండవలసిన పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,మాజీ వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి,వార్డు ఇంచార్జ్ భేరి బుజ్జి ప్రసాద్,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూలై 27, మేజర్‌న్యూస్:** రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రైతు బజారుకు సరైన స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న ఆమె ఆదివారం స్థలాన్ని పరిశీలించారు.ప్రతీ ఒక్కరికీ ఆకలి తీర్చే రైతన్నల బాగోగులను దృష్టిలో పెట్టుకొని రైతు బజారు ఏర్పాటుకు కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి సమీపంలో గల,నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని స్థానిక తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి తో కలిసి ఎమ్మెల్యే శిరీష పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జంట పట్టణాల్లో తీవ్రంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయని,అందు వలన రైతు బజార్ కు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,అందుకు తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు,పీరికట్ల విఠల్ రావు,గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు,చంద్రశేఖర త్యాడి,మలిపెద్ది నరేంద్ర కుమార్,సప్పు నవీన్, శాసనకూరి మోహనరావు, తహసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అరసవల్లి సేవలు విస్తృతం కావాలి

### శాసనసభ్యులు గొండు. శంకర్




**శ్రీకాకుళం, జూలై 27, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ అరసవల్లి సేవలు విస్తృతం కావాలని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక ఎస్వీసి గ్రాండ్ హోటల్ లో శ్రీకాకుళం లయన్స్ క్లబ్ అరసవల్లి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారణం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్యెల్యే గొండు.శంకర్ మాట్లాడుతూ అరసవల్లి లయన్స్ క్లబ్ సేవలను ప్రతి నిత్యం చూస్తున్నామని, విలువలతో కూడిన సమాజం కోసం పరితపిస్తారని అన్నారు. వ్యవస్థాపకులు లయన్ హారిక ప్రసాద్ నేతృత్వంలో, నూతన కార్యవర్గం, సేవలను ముందుకుతీసుకువెళ్లాలని, అరసవల్లి లయన్స్ క్లబ్ లో వైద్యుల బృందంమెండుగా ఉన్నారని, వీలైనంత వరకు, వైద్యశిబిరాలు నిర్వహించాలని, ప్రజలకు, ముఖ్యంగా యువతకు మార్గదర్శకాలుగా నిలపటంలో బాగామవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్ష బృందానికి శుభాకాంక్షలని, లయన్స్ క్లబ్ అరసవల్లి సేవలతో, స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ధర్మాన ప్రసాద్ రావు, లయన్స్ క్లబ్ అరసవల్లి అధ్యక్ష బృందం, ఇతర సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డీఎస్పీ భౌతిక కాయానికి ఘన నివాళి

### డీఎస్పీ అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే రమణమూర్తి



**నరసన్నపేట, జులై 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం డోల గ్రామానికి చెందిన జల్లు శాంతారావు సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. చిన్నతనం నుండే పోలీసు ఉద్యోగం పట్ల మక్కువతో 1992లో ఏపీఎస్పీలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. 1996లో ఎస్సై పరీక్షకు ఎంపికయి కొండాపూర్ లో విధులు నిర్వహించారు. ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, సెక్యూరిటీ వింగ్ ఇంటిలిజెంట్ డిఎస్పీగా శాంతరావు విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ వెళ్తూ ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా కైతాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. డీఎస్పీ శాంతారావు మృతదేహం నరసన్నపేట చేరుకోగానే డోల గ్రామం నుండి భారీ ఎత్తుగా గ్రామ పెద్దలు యువత చేరుకొని సత్యవరం జంక్షన్ వద్ద భౌతిక కాయానికి నివాళులు అర్పించి, భారీ ఎత్తున బైక్ ర్యాలీ తీశారు. శాంతారావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఒక కుమారుడికి కొద్ది కాలం క్రితం వివాహం కాగా ఉన్నత చదువులకు మరో కుమారుడు విదేశాల్లో ఉన్నాడు. డీఎస్పీ స్థాయిలో ఉండి కూడా అందరితో ఎంతో చనువుగా ఉంటూ మంచివాడిగా గ్రామంలో పేరు సంపాదించుకున్నారు డిఎస్పి శాంతారావు. డీఎస్పీ మృతితో డోల గ్రామంలో విషాదఛాయలో అలుముకున్నాయి. పోలీసు లాంచినాలతో డోల గ్రామంలో అంత్యక్రియలు ఘనంగా జరిగాయి.

## ఆంధ్రా యూనివర్సిటీ దూర విద్య కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

**శ్రీకాకుళం, జూలై 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ, పీజీ కోర్సులలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలైంది. బిఏ, బికాం, బీఎస్సీ వంటి డిగ్రీ కోర్సులతో పాటు ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ వంటి పీజీ కోర్సులలో అర్హత కలిగిన విద్యార్థులు సెప్టెంబర్ 15, 2025 లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రిన్సిపాల్, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా. కె. శ్రీరాములు తెలిపారు. వివరాలు తెలుసుకోవాలనుకునే విద్యార్థులు శ్రీకాకుళంలోని ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం, జులై 27, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 27, మేజర్‌న్యూస్:** అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.ఈ రోజు కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలోనూ కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని ,వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ గా పదవి రావడం కింజరాపు రామ్మోహన్నాయుడును కేంద్ర విమానయ శాఖ మంత్రి చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అన్నారు.ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలను దారాదత్తం చేసిన అశోక్ గజపతిరాజును గత వైసీపీ ప్రభుత్వం మానసిక ఒత్తిడికి గురిచేసిందని,నీతి నిజాయితీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజుపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాట అనుమానించారు అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్,భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలోని సాధించమని,ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు అని,ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శనమని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

### ఇద్దరు వ్యక్తులకు, 16 పశువులకు గాయాలు





**కోటబొమ్మాళి, జూలై 27, మేజర్‌న్యూస్:** మండలం గుంజిలోవ గ్రామంలో ఆదివారం వేకువజామున సుమారు ఒంటి గంట సమయంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి తిర్లంగి మోహన్ రావు తిర్లంగి అప్పయ్య లకు గాయపరిచింది. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన 9 ఆవులకు, 4 ఎడ్లకు, 3 దూడలకు గాయపరిచింది. ఉదయాన్నే సమాచారం తెలుసుకున్న పశు వైద్యాధికారి లఖినేని కిరణ్ కుమార్ సుమారు 5.30గంటల సమయంలో వెళ్లి, బాధిత వ్యక్తులను కోటబొమ్మాళిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే 11 మంది రైతులకు సంబంధించిన 16 పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఉచిత పిచ్చి కుక్క కాటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగినది. అంతేకాకుండా 5 డోసులు వేసుకోవాలి అని చెప్పారు. ఎటువంటి అపోహలకు పోకుండా ధైర్యంగా ఉండాలని, పలు సూచనలు బాధిత వ్యక్తులకు ఇచ్చారు. ఈ ప్రమాదంలో ఒక్క పశువుకు కూడా ప్రాణాపాయం జరగలేదు గాని, గాయపరిచిన పిచ్చికుక్క మరణించిందని తెలిపారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి

## - స్మార్ట్ మీటర్ ప్రతిపాదనను విరమించుకోవాలి




**ఆరిలోవ, జూలై 27, మేజర్‌న్యూస్:** పెంచిన విద్యుత్ చార్జీల్ని వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఇళ్లకు పెట్టే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నేతలు ఆదివారం ఆరిలోవలోని ఇంటింటికీ ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. రహిమాన్ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచనని స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టంలని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడుసార్లు సర్దుబాటు చార్జీలు పేరుతో కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలు వేశారని ఎద్దేవచేశారు. వామాపక్షాలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుచున్నవి. 29 న మంగళవారం అల్లూరు విజ్ఞాన్ కేంద్రంలో జిల్లా సదస్సు ఆగస్టు 2 న జిల్లా వ్యాప్తంగా ఏపీ ఈపీడీసీఎల్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమాలు 5 న గురుద్వారా సబ్ స్టేషన్ సిఎండిఓ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నా జరుగుతున్నది ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములై ప్రభుత్వాల కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సిహెచ్. కాసుబాబు ఆరిలోవఏరియా కార్యదర్శి కె. లక్ష్మణరావు, బి. పుష్పలత, మధు, విజయ,అప్పారావు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు



**పెదగంట్యాడ, జూలై 27, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ పద్మశాలి సంఘం భవనంలో ప్రజాబంధు ప్రగడ కోటయ్య 110వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ పప్పు రాజారావు ఘనంగా నివాళులర్పించారు. ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో 1915వ సంవత్సరం జూలై 26వ తేదీన జన్మించారు.చేనేత కుటుంబంలో పుట్టిన కోటయ్య నేత పరిశ్రమ మనుగడ కోసం ఉద్యమాలు చేసిన వ్యక్తి. చేనేత పరిశ్రమే ప్రగడ కోటయ్య – ప్రగడ కోటయ్య చేనేత పరిశ్రమ అన్నట్టుగా కృషి చేసియున్నారు. చేనేత కళాకారుల తాలూకా దుర్భర జీవితాలు నిశితంగా పరిశీలించిన ప్రగడ, ఈ దుస్థితులను తొలగించడానికి నిరంతరం మార్గాలు అన్వేసిస్తూనే ఉండేవారు. 1937 డిసెంబర్లో రాష్ట్ర చేనేత సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.చేనేత పారిశ్రామికుల అందించిన స్ఫూర్తి, సహకారాలతో, వారిని సంఘటిత పరచడానికి కృషి చేశారు. ప్రప్రథమంగా గుంటూరు జిల్లాలో చీరాల, పేరాల, మంగళగిరి, నిడుబ్రోలు,రేపల్లె, పేటేరు.కృష్ణ జిల్లాలో నాగాయలంక, ఘంటసాల, పెదన మున్నగు గ్రామాలలో చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు అమ్మకాల సంఘాలను స్థాపించారు. ఆ స్ఫూర్తితో ఉభయ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం,నెల్లూరు, కడప వంటి జిల్లాలో కూడా చేనేత పారిశ్రామికులు, చేనేత సహకార సంఘాలు స్థాపించుకున్నారు. చీరాల, బాపట్ల ప్రాంత రైతు కష్టాలు తీర్చేందుకు ఆయన రొంపెరు అభివృద్ధి మండలి స్థాపించి ఆ ప్రాంత భూమిలేని పేద రైతులకు 16000 ఎకరాల భూపంపిణీ చేయించి వరద కష్టాలు తీర్చి తోటవారిపాలెం, ఎత్తిపోతల పథకం తెచ్చి నిజమైన ప్రజాబంధు అయినారు. అందుకే ప్రగడ 1952 నుంచి 10 సంవత్సరాల కాలం శాసనసభ్యులుగా ఆ తరువాత 1967 నుంచి మరో ఐదేళ్లు శాసనసభ్యులుగా, 1974నుంచి ఆరేళ్లు శాసనమండలి సభ్యులుగా, 1990నుంచి ఐదేళ్లు రాజ్యసభ సభ్యులుగా ప్రజలు తరుపున పనిచేసియున్నారు. ఆంధ్రాలో చేనేత సహకార వ్యవస్థ రూపుదాల్చడానికి ఎనలేని కృషి చేసిన కోటయ్య కృషి అడుగడుగున ఉంది.ఆయనకు చేనేత సామాజిక వర్గం సదా రుణపడి ఉంటుంది, ప్రగడ ఆశయాలను, స్ఫూర్తిని పద్మశాలి,చేనేత కులస్తులు కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ పప్పు రాజారావు కోరారు. ఈ కార్యక్రమములో తెడ్లపు సతీష్ ,సేశెట్టి అప్పారావు, నామాల వరహాలు,మీసాల శివగణేష్, వానపల్లి జగ్గారావు,తేలు కుమార్, యూత్ ప్రెసిడెంట్ నామాల జగన్నాథం, సెక్రటరీ నామాల కిరణ్ కుమార్,కట్టా దుర్గేష్ ,దొడ్డి వెంకట్రావు, నామాల తాతబాబు, బొడ్డు నూకరాజు, వానపల్లి పైడిరాజు, వానపల్లి అనిల్ కుమార్, దొడ్డి గోవింద్,నామాల శ్రీకాంత్,కాకి లోకేష్ పాల్గొన్నారు.

## 9వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు

### ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, జులై 27, మేజంన్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్నితూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఆదివారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం సంజయ్ గాంధీ కాలనీ, హనుమంతువాక ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, రేషన్ కార్డు లలో అవకతవకలు, ఇలా అనేక సమస్యలు తెలుసుకొని కూటమి ప్రభుత్వం పరిపాలన ఎలా ఉంది అని ప్రజలవద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం వలన గృహిణిలు సంతోషం గా ఉన్నామని కూటమి ప్రభుత్వం నికి ధన్యవాదలు తెలియజేసారు.

ఈ కార్యకమాన్ని ఉద్దేశించి 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజల తరపు ప్రభుత్వం. ప్రజలకోసం ఆలోచించే ప్రభుత్వం అని నిరుపేదలకు అండగా నిలిచి వారిని ఆదుకొనడమే ప్రభుత్వం ఉద్దేశమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, 49 వ బూత్ ఇంచార్జి ఒమ్మి రాజు, 83 వ బూత్ ఇంచార్జి నల్ల ఈశ్వరరావు, పెద్ద, బట్టనా రాంబాబు, సీర అనంత్, మోహిని, తదితరులు పాల్గొన్నారు.

## సిపి ఆదేశాల మేరకు కార్డాన్, సెర్చ్ నిర్వహించిన పద్మనాభం పోలీసులు



**పద్మనాభం, జులై 27,మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తమ సిబ్బందితో కలిసి కమీషనర్ ఆదేశాల మేరకు కార్డాన్ మరియు సెర్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ సెర్చ్ లో భాగంగా తమ సిబ్బందితో కలిసి ఉదయం 5:30 గంటల నుండి కురపల్లి ప్రభుత్వ కాలనీ మరియు కృష్ణాపురం కాలనీ లో సరైన పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలు మరియు 2 ఆటో లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కృష్ణాపురం గ్రామం లో బెల్ట్ నిర్వహిస్తున్న ఒక మహిళ వద్ద నుండి 6 బాటిల్స్(180మి లీ)ను స్వాధీనం చేసుకొని ఆమె పై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఈ సెర్చ్ లో సబ్ ఇన్స్పెక్టర్ జె సురేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ సిహెచ్ శ్రీధర్ తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో మెలగాలి

### - స్కూల్ కరస్పాండెంట్ ముని మోహన్ కృష్ణ



**ఆరిలోవ, జూలై 27, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని దీని ద్వారా సమాజానికి మంచి చేసే భావితరాలగా మారుతారని శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ ముని మోహన్ కృష్ణ అన్నారు. ఈ మేరకు స్కూల్లో ఇన్వెస్టీట్యూర్ సెర్మనీ కార్యక్రమం విద్యార్థుల విన్యాసాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చేతుల మీదగా విద్యార్థులకు ఫోర్ హౌసెస్ గా విభజించి వారికి ఎల్లో హౌస్ యారో, గ్రీన్ హౌస్ నిసర్గ్, రెడ్ హౌస్ జిన్నిస్, బ్లూ హౌస్ బ్రూనీరా అని వేరువేరు పేర్లతో గ్రూపుల్ని విభజించి వారికి స్కూల్ కెప్టెన్సీగా అండ్ వైస్ కెప్టెన్సీగా విద్యార్థులకు క్లాప్స్, స్లాసస్ అనేవి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో వెలుగుతూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ సమాజానికి మంచిని చేసే భావితరాలుగా ఎదగాలని ఆకాంక్షించాడు. చదువులో ఏకాగ్రత ఎంతో అవసరమని, ప్రణాళిక పరంగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ బ్లాక్ ఇంచార్జ్ శశికళ, డ్రిల్ మాస్టర్ హరి ప్రసాద్ తో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం




**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## 100 మంది వైసీపీ నాయకులు జనసేనలో చేరిక




**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు అయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో చిలకపేట విజయ ప్రసన్న ఆంజనేయ స్వామి చైర్మన్ ఇళ్ల రాజు ఆధ్వర్యంలో 39 వార్డ్ చిలకపెటకు చెందిన వైస్సార్సీపీ నాయకులు అప్పారావు, కోదండ, బుజ్జి, మునింద్ర, వేణు, ఇల్లా పద్మ, చిన్ని, పోలరాజు, కనకమహాలక్ష్మి, పండు, సాయి, మౌనిక, నూకరాజు, సురేష్ తదితరులు సుమారు 100 మంది సీతంపేటలో గల జనసేనపార్టీ నగర కార్యాలయం నందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,వారందరికీ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కొల్లి సింహాచలం మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులకు, సేవ కార్యక్రమాలకు, స్వచ్ఛందంగా 39వార్డ్ కు చెందిన వివిధ ఏరియాలలో నుండి ప్రజలు జనసేనపార్టీ లో జాయిన్ అయ్యారన్నారు, అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినవారందరికి ధన్యవాదములు తెలియచేసారు, భవిష్యత్తు లో దక్షిణ నియోజకవర్గం లో మరిన్ని అభివృద్ధి పనులు, సేవ కార్యక్రమాలకు చెప్పడతాము అని అన్నారు, భవిష్యత్తు లో సౌత్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానన్నారు, ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సౌత్ ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, 39 వార్డ్ జనసేన వార్డ్ అధ్యక్షులు తాతారావు, 39 వార్డ్ జనసేన నాయకురాలు కొల్లి సింహాచలం , 39 వార్డ్ జనసేన నాయకులు ప్రణీత్, 35 వార్డ్ అధ్యక్షులు లంక త్రినాద్, 34 వార్డ్ ఇంచార్జి నారా నాగేశ్వరావు, 35 వార్డ్ ఇంచార్జి కోసూరి శ్రీనివాసరావు, 31 వార్డ్ ఇంచార్జి మత్రివేముల శ్రీనివాస్ మరియు 39 వ వార్డుకు చెందిన జనసైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

# ఇనాం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### భీమిలి ఎమ్మెల్యే గంటా




**విశాఖపట్నం, జులై 27, మేజర్ న్యూస్:** బోని సహా నియోజకవర్గంలోని ఏడు గ్రామాల్లో నెలకొన్న ఇనాం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆదివారం ఆనందపురం మండలం బోని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతులు ఆ భూములను అమ్ముకునే వీలు లేక.. తాకట్టు పెట్టుకోలేక.. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టైటిల్ డీడ్ ఉన్న మాన్సాస్ కూడా బోని తదితర గ్రామాల్లో భూములను స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతులకు.. మాన్సాస్ కు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపించాల్సిన అవసరముందన్నారు. ఇనాం భూ సమస్య తీవ్రతను ఇప్పటికే ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరుల దృష్టికి తీసుకు వెళ్లానని చెప్పారు. 2014 - 19 మధ్య ఎమ్మెల్యేగా, మంత్రిగా భీమిలి నియోజకవర్గంలో రూ. 4,700 కోట్లతో చేసిన అభివృద్ధి మళ్లీ కోరుకున్న ప్రజలు 93 వేల భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నప్పుడు తల్లికి వందనం, పెన్షన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం కనిపిస్తోందని తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్ వంటి ధనిక రాష్ట్రాల్లో కూడా వెయ్యి లోపే పెన్షన్లు ఇస్తుండగా.. పేదలను ఆదుకోవడానికి ఆంధ్రాలో రూ.4 వేల నుంచి రూ. 15 వేల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పార్టీ కార్యక్రమాల్లో బోని గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన మాజీ సర్పంచ్ సత్య ప్రసాద్ ను గంటా శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు వెంకటప్పుడు, కాళ్ల నగేష్ కుమార్, శ్రీకాంత్ రాజు, పాండ్రంగి అప్పలరాజు, కాళ్ల సత్యనారాయణ, గంరెడ్డి సోమినాయుడు, వైకుంఠం, అప్పలనారాయణ, గాడు తాతినాయుడు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



**రామభద్రపురం, జూలై 27 మేజర్ న్యూస్:** మండలంలో యూరియా కొరతతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది యూరియా కోసం రైతులు వ్యవసాయ ప్రాథమిక సంఘాల వద్ద బారులుతీరి నిలుచుంటున్నారు. ముఖ్యంగా ఈ సీజన్లో వరిపంటతోపాటు మొక్కజొన్నకు కూడా యూరియా అవసరం కావడంతో రైతులు ఇబ్బంద లు ఎదుర్కొంటున్నారు. ఇటీవల మండలంలోని సోంపురం గ్రామంలో యూరియా కోసం రైతులు అధికారులతో కొట్లాటకు దిగిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. మండలంలోని మె ఎక్కజొన్నపంట ఎక్కువ విస్తీర్ణంలో ఉండడంతో ఈ సీజన్లో యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి మండలంలో యూరియా కొరత నివారించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం



**సీతానగరం, జూలై 27, మేజర్ న్యూస్:** మండలం బగ్గందొరవలస గ్రామంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయచంద్ర పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని ఎమ్మెల్యే విజయచంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పి.సత్యమనాయుడు ఆర్ వేణుగోపాల్ నాయుడు వెంకటప్పలనాయుడు గ్రామ కమిటీ సభ్యులు బి శ్రీనివాసరావు బి రాజేంద్రప్రసాద్ తిరుపతిరావుకూటమి బాలు యాదవ్ భోగి శంకరరావు నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రె పందాలపై పోలీసులు మెరుపు దాడులు



**గరుగుబిల్లి, జూలై 27, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వలస గ్రామ సమీపంలో నిర్వహిస్తు న్న గొర్రె పం దాలుపై ఆదివారం స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వ ర్యంలో పోలీసులు దాడులు నిర్వ హించారు. రావివలస గ్రామ సమీపం లో గొర్రె పందాలు నిర్వహిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించి రెండు పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా గొర్రె పందాలు నిర్వ హిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు 620 రూపాయ లు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని వెల్లడిం చారు.ఈమేరకు కేసు నమోదు జరిగిందని ఎస్ ఐ రమేష్ నాయుడు తెలిపారు.ఈదాడుల్లో కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు,కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**గరుగుబిల్లి, జూలై 27, మేజర్ న్యూస్:** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని నా గూరు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు నాగూరు గ్రామంలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం సాంకేతిక విద్య సమాజ సంక్షేమం కోసం అలు పెరగని కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు.అబ్దుల్ కలాం జీవితం నిస్వార్థ సేవ, అంకితభావం, దేశభక్తి, నిజమైన అర్థాన్ని తెలియజేస్తుంద న్నారు.ఈకార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే బోనెల



**సీతానగరం, జూలై 27, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమానికి కేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్ర అన్నారు మండలంలోని ఆదివారం సువర్ణముఖి నది మీద కొత్తవలస వద్ద నిర్మించిన సీతానర ఆనకట్టు సాగునీరును ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు దిగిన 3500 ఎకరాలలో సాగు విస్తీర్ణం అవుతుందని ఈ ఖరీఫ్ చేసిన కు రైతుకు ఎటువంటి ఇబ్బందు లేకుండా నీరు అందుతుందన్నారు దీనితో రైతు కు పంట దిగుబడికి బాగుంటుందని అన్నారు ఈ ఆయకట్టు ఆయకట్టు కోసం 32 కోట్లు ప్రతిపాదల్లో పంపించామని వచ్చే ఖరీఫ్ చేసిన నాటికి 6500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యాన్ని ఉందని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వము రైతులతో పాటు బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సీతానగరం ఆయకట్టు చైర్మన్ తింటూ వెంకటప్పలనాయుడు వైస్ చైర్మన్ సోమిరెడ్డి రమేష్ నాయుడు తెలుగుదేశం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.సత్యమనాయుడు ఆర్ వేణుగోపాల్ కుప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు తో పాటు మండల స్థాయి నాయకులు పెద్దబ్బాయి చాలా హరిగోపాలరావు ఎస్ శ్రీనివాసరావు బి సత్యనారాయణ ఏ నాగభూషణరా గొట్టాపు అప్పారావు కే అరవింద్ కుమార్ బి సత్యనారాయణ వి గుంపు స్వామి ఎన్ వెంకయ్య ఎం శంకర్రావు డి జగన్నాథం తో పాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెదేపాతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి: రామినాయుడు



**పాలకొండ, జూలై 27, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గండి రామి నాయుడు అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉత్తరాంధ్ర గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు.భోగాపురం ఎయిర్పోర్ట్ తో పాటు పలు కంపెనీలు ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుదర్శన స్రవంతి పథకానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు గత వైకాపా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. పార్టీ నాయకులకు తెలుగు దేశం పార్టీ లోనే గుర్తింపు ఉంటుందన్నారు మాజీ మంత్రి భావం ఉన్న వ్యక్తిని గవర్నర్ పదవిలో నియమించడంతో ఉత్తరాంధ్రకు మరింత ఖ్యాతి లభించిందన్నారు. అన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో ఆయనను తీవ్ర మానసిక క్షోభభకు గురి చేసిందన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన అశోక్ గజపతిరాజుపై గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి వేధించి మానసిక వేదన గురిచేసిందన్నారు. వ్యక్తిగతంగా దూషించి అవమానించారు అన్నారు. కోటం ప్రభుత్వం రావడంతో ఉత్తరాంధ్రలో కొత్త కంపెనీలు ఏర్పడ్డాయి అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన కంపెనీలను వైకాపా బెదిరింపులకు గురి చేసి వెళ్లగొట్టిందన్నారు. ముఖ్యమంత్రి చదువుతో ఉత్తరాంధ్రకు ఐటీ సెర్చ్ కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయి అన్నారు. దీంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవకాశాలు పెరిగాయి అన్నారు. సామాన్య కార్యకర్తలకు అత్యుత్తమ పదవులు లభిస్తున్నాయని ఇంటి ఉదాహరణ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు.ఈయన తో పాటు బేవర శ్రీను, రమణ తదితరులు వున్నారు.




## పార్వతీపురం జిల్లాలో
# ఎరువుల కొరత లేదు

### జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూలై 27 ,మేజర్ న్యూస్:** జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు . ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎరువుల పంపిణీ పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నామని, పలు మండలాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల లభ్యత, పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. రైతులు యూరియాను అధిక మొత్తంలో వాడరాదని ఆయన కోరారు, ఇది పంటకు హాని కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఎరువులను సముచితంగా ఉపయోగించు కోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లాలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం అనవసరపు ఆందోళన అవసరం లేదని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 11,327 టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 12,544 టన్నులు జిల్లాకు సరఫరా అయ్యాయని ఆయన చెప్పారు. గడచిన ఖరీఫ్-24 సీజన్లో ఇప్పటి వరకు 9,465 టన్నుల యూరియాను వినియోగించారని, జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ 25 సీజన్లో ఇప్పటివరకు 9,557 టన్నుల యూరియా వినియోగించగా, మిగిలినది ఆర్ ఎస్ కె లు, సొసైటీలలో అందుబాటులో ఉందని, ఇటీవల 600 టన్నుల %=జఖీ% కంపెనీ యూరియా జిల్లాకు చేరాయని ఆయన తెలిపారు. జిల్లాకు మరో 3, 4 రోజుల్లో క్రిభ్కో కంపెనీకి చెందిన యూరియా రానుందని, పంటల సాగు నమోదైన మండలాలకు ప్రాధ్యాన్యతా క్రమంలో యూరియాను కేటాయిస్తున్నామనీ, ప్రైవేట్ డీలర్ల వద్ద 966 టన్నులు, సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద 1800 టన్నులు యూరియా, మార్క్ఫెడ్ వద్ద 120 టన్నుల బఫర్ యూరియా నిలువలు ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రైతులకు రానున్న ఆగష్టు సెప్టెంబర్ నెలల్లో కూడా జిల్లా అవసరాలకు సరిపడా యూరియా రానున్నదని, ముందస్తుగా ఎక్కువ బస్తాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. యూరియా కావాల్సిన రైతులు సొంతముగా విక్రయ కేంద్రాన్ని సందర్శించి, వారి బయోమెట్రిక్, ఆధార్ వివరాలు ఇ - పాస్ లో ఆన్ లైన్ విధానంలో నమోదు చేసి ఎరువుల కొనుగోలు చేయాలని సూచించారు. మిగతా ఎరువులైన డీఏపీ, పోటాష్, సూపర్ ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఇప్పటి వరకు 245 రైతు సేవ కేంద్రాల ద్వారా 7,235 టన్నులు, 22 సొసైటీల ద్వారా 1,369 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు.యూరియా వినియోగాన్ని తగ్గించటానికి ఇటీవల అనేక ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్రవ రూప ఎరువులైన, నానో యూరియా, డీఏపీ ఎరువులను రైతు సేవ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని అన్నారు. ఎరువులకు సంబంధించి ఏవైనా సూచనలు, మార్గదర్శకాలు, సమాచారం అవసరమైతే జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్కు (7989434766) కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, జూలై 27, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, టిక్కబాయి, తోటగూడ గ్రామాల సమీపంలో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గుమ్మలక్ష్మీపురం మండలం మూలిగూడ గ్రామానికి చెందిన కొలక రామారావుతో పాటు ఇద్దరు పిల్లలు గాయపడ్డారు. ఆ మార్గంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గరుగుబిల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని తిరిగి గుమ్మలక్ష్మీపురం కి వస్తున్నప్పుడు ఆ ఘటన చూసి స్పందించారు. వెంటనే ఎమ్మెల్యే కారు దిగి మూలిగూడ గ్రామానికి చెందిన క్షతగాత్రుడు కోలక రామారావు, వారి పిల్లలకు జరిగిన ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రామారావు విషయాన్ని తెలియజేస్తూ ఆమిటి స్కూల్లో చదువుతున్న వారి పిల్లలను ఇంటికి తీసుకొని వెళ్తున్నప్పుడు గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిందని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే దగ్గరుండి 108 వాహనం ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించారు.

## నేడు పాచిపెంటలో పర్యటించనున్న మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట, జూలై 27, మేజర్ న్యూస్:** సోమవారం పాచిపెంట మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం సూపరి పాలనలో తొలి అడుగు 4.0 అను కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి పర్యటించనున్నట్లు స్థానిక ఎంపీడీవో బి వి జె పాత్రో తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం సూపరి పాలనలో తొలి అడుగు అను కార్యక్రమంలో మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఇంటింటికి వెళ్లి పార్టీ ఏర్పడి సంవత్సరకాలం లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కార దిశగా చూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల నాయకులు మరియు కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేస్తారని ఎంపీడీవో కోరారు.

## మక్కువలో ఘనంగా రంగునాయుడు జన్మదిన వేడుకలు



**మక్కువ, జూలై 27, మేజర్ న్యూస్:** మనసున్న మారాజు... మక్కువ ప్రజల ఆరాధ్యుడు , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి దిశా దిశా నిర్దేశకులు , మక్కువ మండల వైయస్సార్ సిపి అధ్యక్షులు మావుడి రంగునాయుడు 57 వి జన్మదిన వేడుకలు మక్కువలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా అభిమానులు జరుపుకున్నారు. పేదల పెన్నిది గా పేరుగాంచిన మావుడి రంగునాయుడు జన్మదిన వేడుకలు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ఎంఆర్ఎన్ యూత్ సభ్యులు రంగునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మావుడి రంగునాయుడు జన్మదిన ని పురస్కరించుకొని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర తో సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల నుంచి ప్రముఖులు వచ్చి రంగు నాయుడు కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. రంగు నాయుడు పురష్కరించుకుని మహిళా అభిమాని కూరగాయల వ్యాపారి శ్రీ ష్ణవేణి హెూలీ క్రాస్ పాఠశాల విద్యార్థులకు వస్త్ర దాన చేశారు. మండల వైఎస్సార్సీపి నాయకులు మావుడి రంగునాయుడు జన్మదిన వేడుకలు మండలంలో వాడవాడల వేడుకగా జరుపుకోవడం విశేషం. రంగు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని వీర అభిమాని రావాడ శంకర్రావు (పండ్లు శంకరి) రెండు రోజులు ముందస్తుగానే జన్మదిన వేడుకలు జరుపుకున్నారు . ఈసందర్భంగా దబ్బారు వలసలో హెూలీ క్రాస్ పాఠశాలలో అభిమాన నాయకుడు మావుడి రంగునాయుడుతో కేక్ కట్ చేసి వందలాదిమంది పాఠశాల చిన్నారుల సమక్షంలో జన్మదిన వేడుకలు కోలాహాలంగా జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా సుమారు 400 మంది పాఠశాల విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయడంతో పండ్లు పంపిణీ చేసి రంగు నాయుడు పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.ఆదివారం నాడు సెలవు దినం అయినప్పటికీ ఉద్యోగులు తమ అభిమానాన్ని చాటుకుని మావుడి రంగునాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొంత మంది గిరిజన టిడిపి కార్యకర్తలు కూడి రంగు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం విశేషం.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా కే.శివడ యువతకు క్రికెట్ టోర్నమెంటు నిర్వహణ





**గుమ్మలక్ష్మీపురం, జూలై 27 (మేజర్ న్యూస్):** యువత చెడు వ్యసనాలకు లోనవ్వకుండా చదువుపై దృష్టిలో పెట్టి మంచి ఉద్యోగాలను సాధించేందుకు కృషి చేయాలని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి సూచించారు. ఆదివారం ఆయన ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం, కే.శివడ గ్రామంలో యువతకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని యువత మహిళా సంఘాలు పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని హితవు పలికారు. కిషోరీ బాలికలకు పోక్సో కేసుల పై అవగాహన కల్పించారు. యువత క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యువతకు క్రికెట్ టోర్నమెంటును నిర్వహించి గెలుపొందిన జట్లకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ ఉన్నత స్థాయి అధికారులతో పాటు, జిల్లా ఎస్పీ ఆదేశాలతో మారుమూల గిరిజన గ్రామాల్లో రాత్రిపూట పల్లెనిద్ర చేస్తున్నామని ఈ సందర్భంగా సిఐ హరి తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.శివ ప్రసాద్, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదలచేసిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి






**మెంటాడ, జూలై27, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం మెంటాడ మండలం, ఆంద్ర గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణితో కలిసి ఆంద్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయం అభివృద్ధికి, సాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆంద్ర గ్రామంలో నిర్మించిన జలాశయం సాగునీటితోపాటు, విజయనగరం మంచినీటి ప్రాజెక్టులకు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ రిపేర్లు, అభివృద్ధి పనులకు రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంద్ర జలాశయం పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మొదటిసారిగా పెన్షన్లు ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నాలుగు వేల రూపాయలకు పెన్షన్లు పెంచి అందిస్తుందని తెలిపారు. అనేక వర్గాల వారికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రైతుల భద్రత కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఎకరానికీ నీరు చేరేలా అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తల్లికి వందనం అందించామని, మెగాడిఎస్సి, ఒకటవ తేదీన పెన్షన్లు మంజూరు అమలు చేస్తున్నామని, ఆగస్టు 15 తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ అందిస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గోవా గవర్నర్ గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు గారికి మంత్రులు సభాముఖంగా అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ కలిగి, ప్రజా సేవకే అంకితమై, రాజకీయాల్లో ఆదర్శ ప్రాయుడైన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం ఆంద్ర నీటి పారుదల శాఖ చైర్మన్ కోడి సతీష్ పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలి నాయుడు మాజీ నీటి పారుదల శాఖ చైర్మన్ రెడ్డి ఆదినారాయణ మాజీ గజపతినగరం జెడ్పిటిసి సభ్యులు మక్కువ శ్రీధర్ మాజీ గజపతినగరం ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి శీరంరెడ్డి కుమార్ బాబు రెడ్డి రాజగోపాల్ పోలీస్ సిబ్బంది నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

### ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ



**పాచిపెంట, జూలై 27, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైంది అని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తెలిపారు. పాచిపెంట లో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యం అయిందని అన్నారు. అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటింది అని అన్నారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారదత్తం చేసిన అశోక్ గజపతి రాజు ని గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసింది. నీతి నిజాయతీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజు పై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు వెదవ, యూజ్ లెస్ఫెలో అంటూ అవమానించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌవరం ఇవ్వలేదు. ఇక్కడి ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసింది అని తెలిపారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజాంట్, గూగూల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయి. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించడం జరిగిందని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం అని కొనియాడారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు కొత్తల పోలి నాయుడు, ప్రధాన కార్యదర్శి మతల బలరాం, మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు చల్ల కనక రావు, ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్ పూసార్ల నర్సింగరావు, ఉప సర్పంచ్ పల్లేడ వెంకటరమణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన పుష్ప శ్రీవాణి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 27, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం, జీఎం వలస మండలాల్లో ఇటీవల మరణించిన వైసీపీ కార్య కర్తల కుటుంబాలను మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి ఆదివారం పరామర్శిం చారు. గుమ్మ లక్ష్మీపురం మండలంలోని గొయ్యిపాక, జియ్యమ్మ వలస మండలం, బిత్రపాడు గ్రామాలలో మరణించిన, కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైయస్సార్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తల కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. ఈమె వెంట గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ కే. ధీనమయ్య, వైసిపి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి నిమ్మక గోపాల్, వైస్ ఎంపీపీలు ఎన్.శేఖర్, లక్ష్మణరావు, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమం

### గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు



**గరుగుబిల్లి, జూలై 27, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈసంద ర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వా హకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిం దన్నారు. ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయస్త్ర నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం



**బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్:** దేశ ప్రజల, యువత , విద్యార్థుల స్ఫూర్తి ప్రదాత మాజీ రాష్ట్రపతి, భారత్ రత్న డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం అని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి నేపథ్యంలో కారుణ్య సంస్థ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక అభివృద్ధికి బాటలు వేసిన నిత్యా కృషి వలుడు అబ్దుల్ కలాం అన్నారు. విద్యార్థులే దేశ సంపదని, విద్యార్థుల కలలు నిజం అవ్వటానికి కష్టపడి శాస్త్రీయ దృక్పదంతో ఆలోచించటమే ఏకైక మార్గమని అన్నారు. వారి ఆలోచనలు, బోధనలు, శాస్త్ర పరిశోధనలు, దేశానికి అందించిన సేవలు చిరస్మరనియమని అన్నారు. కార్యక్రమంలో కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ, కారుణ్య సభ్యులు శ్రీ హరి, శివ కాంత్, రామకృష్ణ, అర్ ఎన్ రాజు,లాయర్ జయ ప్రకాష్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదైన పెద్దగెడ్డ సాగునీరు అందించేనా

**రామభద్రపురం, జూలై 27 మేజర్ న్యూస్:** మండలంలోని ఏకైక సాగునీటి వనరు అయిన పెద్దగెడ్డ ద్వారా సాగునీరు ఈ ఖరీఫ్ సీజన్ కైనా అందుతుందా అని రైతులు ఆశగా ఎదుర చూస్తున్నారు. ఆగస్టు నెల వస్తున్నప్పటికీ ఇప్పటివరకు గెడ్డల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో తాగునీరు ఎలా అందుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు పూడికతీత పనులు చేపట్టకపోవడంతో గెడ్డ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే పెద్దగెడ్డ కాలువ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని రైతులు కోరుతున్నారు

# బాగుజోల - చిలకమెండంగి వరకు రహదారి నిర్మాణ పనులు పూర్తి







**పార్వతీపురం, మక్కువ, జూలై 27 , మేజర్ న్యూస్:** బాగుజోల నుంచి చిలకమెండంగి వరకు రహదారి నిర్మాణ పనులు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. రూ.250 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులు చేశామని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా రఫ్ స్టోన్ ప్యాకింగ్, తారు రహదారిగా మార్చే పనులు పూర్తి కావలసి ఉందన్నారు. రహదారి సౌకర్యం లేని గిరిజన ప్రాంతాలకు రహదారులు కల్పించే దిశగా గత ఏడాది డిసెంబర్ 20న మక్కువ మండలం బాగుజోలలో పలు రహదారులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాగుజోల నుంచి చిలకమెండంగి వరకు 2.50 కిలో మీటర్ల రహదారి ఫార్మేషన్ పూర్తి అయిందని, ఇందులో ఒక కి.మీ మేర సీసీ పనులు, మిగిలిన 1.50 కి.మీ మేర డబ్ల్యు ఎం ఎం పనులు పూర్తయినట్లు చెప్పారు. ఇది కొండ ప్రాంతంలో కొత్తగా ఏర్పడిన రహదారి అయినందున, వర్షాకాలం తర్వాత బీటీ వేస్తారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ రోడ్డు ద్విచక్ర వాహనాలు, అంబులెన్స్‌లు, జీపులు, కార్లు వంటి వాహనాలు తిరిగేందుకు అనువుగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. రెండు వందల లక్షల విలువ మేరకు పనులు జరిగాయని, ఇందులో రూ.56 లక్షలు చెల్లింపు జరిగిందని ఆయన వివరించారు. మిగిలిన మొత్తం చెల్లింపు చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో రూ. 360 లక్షల వ్యయంతో పాములగీసడ నుంచి మంత్రజోల వరకు 3.60 కి.మీ మేర బీటి రోడ్డు నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ మొదటి వారంలోగా పూర్తిచేయనున్నట్లు చెప్పారు. 8 కిలో మీటర్ల వరకు మట్టి రహదారి నిర్మాణం జరిగిందని చెప్పారు. సాలూరు మండలం బాగుజోల నుండి సిరివర వరకు 6.60 కిలో మీటర్ల మేర తారు రహదారి వేయుటకు ప్రభుత్వం రూ.9 వందల లక్షలు మంజూరు చేసిందని, మట్టి రహదారి నిర్మాణం పూర్తి జరిగిందని ఆయన తెలిపారు. ఘాట్ రోడ్డు కావడం వలన పలు చోట్ల చదును చేసి పూర్తి చేయాల్సి ఉందన్నారు. భారీ వర్షాలు కారణంగా మూడు , నాలుగు ప్రదేశాల్లో మట్టి కొట్టుకుపోవడం జరిగిందని, తద్వారా పనులకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి జరుగుతుందని అన్నారు. పాచిపెంట మండలం అల్లూరు నుండి రిట్టపాడు వరకు గల రహదారి నాలుగు వందల లక్షలతో తారు రహదారిగా నిర్మించుటకు మంజూరు అయిందని, అటవి అనుమతులు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**లక్కవరపుకోట, జూలై 27 , మేజర్ న్యూస్:** కేంద్రం ప్రభుత్వం కార్మికులు ఉద్యోగుల హక్కులకు భంగం కలిగేంచే లా కొత్తగా ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కాంట్రాక్టు అవుట్ సోర్స్ ఇంగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సి ఐ టి యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం ఎల్ కోట. మండల కేంద్రం లోసి ఐ టి యూ జిల్లా నాయకులు గాడి అప్పారావు అధ్యకతన కార్మికులతో జరిగిన సమావేశం లో ఆమెముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా 16 మందితో సిఐటియు ఎల్ కోట మండలం నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గొల్లదేవి, కో కన్వీనర్ చీపురుపల్లి అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా సిఐటియు అరుణ పతాకాన్ని జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సభను ఉద్దేశించి వి లక్ష్మీ మాట్లాడుతూ . కార్మిక వర్గంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా 4 కోడ్లు రూపంలో అమలు చేస్తున్నారని, కార్మిక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. లేబర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పరిశ్రమల్లో కార్మికులకు భద్రత లేదని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. 2012 నుంచి కనీస వేతనాల సవరణ జరగలేదని, వేజ్ బోర్డును కూడా వేయలేదు సరి కదా జాతీయ కనీస వేతనం 178 రూపాయలునే అమలు చేస్తామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్న బిజెపి ప్రభుత్వం, దాన్ని బలపరుస్తున్న ఏపీలో కూటమి ప్రభుత్వం ఒకే రకమైన పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఎందుకు జీతం ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించారు. నైట్ షిఫ్ట్ లో మహిళలతో పనికి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం వారికి కనీస వేతనం, పని భద్రత, గ్రాట్యూటీ, పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి ఎల్ఐసి పోస్టల్ టెలికం స్టీల్ ప్లాంట్ రైల్వే ఆర్మీ వంటి వ్యవస్థలను



పూర్తిగా అమ్మటం,లేదా బలహీనపరచడం వల్ల దేశ భద్రతే ప్రమాదంలో పడుతుందన్నారు. ఉపాధి లేక,ధరలు పెరిగి సామాన్యులు విలవిలలాడుతుంటే మోడీ, బాబులువంద ల కోట్లు వృధా చేస్తూ యోగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదరిక నిర్మూలన, ధరలు తగ్గింపు, ఉపాధి కల్పనపై పాలకులు దృష్టి పెట్టాలని కోరారు. ప్రజలు మరియు కార్మికులపై రాజకీయ పార్టీల విధానాలే ప్రభావం చూపుతాయంటానికి ఎనిమిది గంటలు పనిగంటలని 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం చేసింది. దీనిపై వైసీపీ పార్టీ పల్లెతి మాట్లాడకపోవడం వారి వర్గ దృక్పథానికి నిదర్శనమని ఆమె అన్నారు .కావున డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మండలంలో ఉన్న కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉండి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా . పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు . మంగమ్మ, కే కుమారి, డి ఈశ్వరమ్మ, ఏ దేవి రాణి, దాసరి సత్యనారాయణ, గొల్ల కామేసు, సంతోషి పాల్గొన్నారు. కార్మిక వర్గ సమస్యల మీద పోరాడే బలమైన శక్తిగా సిఐటియు విస్తరణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఉత్తరాంధ్ర ప్రజలకు తెలుగుదేశంతోనే గుర్తింపు: ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



సీతానగరం జూలై 27 మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీతోనే మంచి గుర్తింపు లభించిందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం సీతానగరం మండలం కొత్తవలసలోఆయన మీడియాతో మాట్లాడుతూ విజయనగరం మహారాజు, పేదల పెన్నిధి, నిజాయితీకి నిలువుటద్దం, పూసపాటి అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్ గా రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవి లభించిందంటే అది తెలుగుదేశం పార్టీ గొప్పతనం అని పేర్కొన్నారు. అలాగే ఆనాడు కింజరాపు ఎర్రం నాయుడు, ఇప్పుడు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రి పదవులు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన అనేక మంది సామాన్యులు చట్టసభలకు వెళ్లే అవకాశం తెలుగుదేశం పార్టీ కల్పించిందని వెల్లడించారు. తనతో పాటు గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి తదితర సామాన్యులను చట్టసభలకు పంపించిన ఘనత టిడిపి దేనని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తూనే ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చి దిద్దుతోందని, భారీ ఎత్తున ప్రాజెక్టులు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి నాయకులు దోపిడీకి పాల్పడ్డారు తప్ప ఉత్తరాంధ్ర బాగోగులు పట్టించుకోలేదని మండిపడ్డారు. మూడు రాజధానులు అంటూ ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని జగన్ మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని విజయ్ చంద్ర స్పష్టం చేశారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి తెలుగుదేశంతో సాధ్యం

### తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహకవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ




రామభద్రపురం, జూలై 27, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వంతో సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహకకార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు ఆదివారంతెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గోవా గవర్నర్గా పూసపాటి అశోక గజపతిరాజును నియమించడంపట్ల ఆయన హర్షంవ్యక్తం చేశారు అశోక గజపతిరాజు వివిధ కొలది ఒదిగి మనస్తత్వం గల నిష్కలమైన నాయకుడని ఆయన అన్నారుగత వైసిపి ప్రభుత్వం హాయంలో అభివృద్ధి చేయలేక తమ నాయకులు పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేసే వారిని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే సూపర్ సెక్స్ పథకాలు అమలు చేశారని ఉచిత గ్యాస్ కనెక్షన్ తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతన్నకి అన్నదాత సుఖీభవ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్తుంటే మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ బీసీలకు మంచి గుర్తింపు ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే అన్న కాంటీన్ పెట్టడం వల్ల నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు యువ నాయకుడు లోకేష్ బాబు తో తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నిరంతరం సంక్షేమ అభివృద్ధి పథకాలపై దృష్టి సారిస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో నీటిసంగా అధ్యక్షులు పూడిరామునాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్: బొబ్బిలి లోని అభ్యుదయ విద్యా సంస్థలు మరియు అభ్యుదయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక గౌడ వీధి లోగల అభ్యుదయ పాఠశాల లో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో కంటి సంబంధిత రోగుల నుంచి స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ ఆప్తమోలాజిస్ట్ డా.దివ్య 174 మంది కంటి రోగులకు పరీక్షలు జరపగా, 47 మందిని కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల మండలి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు, అభ్యుదయ విద్యా సంస్థల మరియు అభ్యుదయ సేవ సంస్థ అధ్యక్షురాలు అయినటువంటి డా. చింత శారద మాట్లాడుతూ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన కంటి సమస్యలు కలిగిన రోగులకు అవసరమేరకు ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు, ఇక్కడ నుంచి బస్ ద్వారా తీసుకొని వెళ్ళి, సర్జరీ అనంతరం తిరిగి తీసుకొని వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్కూల్ కరెస్పాండంట్ మద్రాపు కూర్మి నాయుడు(నాని) అభ్యుదయ స్టాఫ్, సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సాయి కుమార్,శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ డా.సంధ్య,క్యాంప్ సమన్వయకర్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర నాయకులకు ఉన్నత పదవులు: కిమిడి నాగార్జున



చీపురుపల్లి జూలై 27 మేజర్ న్యూస్: టీడీపీ ఆధ్వర్యంలోనే ఉత్తరాంధ్ర నాయకులకు ఉన్నత పదవులు లభిస్తున్నాయని డిసిసిబి చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ స్థాపించిన నాటినుంచి పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర ప్రాంత నేతలకు ఉన్నత పదవులు కట్టబెట్టారని, ఉత్తరాంధ్ర ప్రాంత వాసుల రాజకీయ అభివృద్ధికి అప్పట్లో ఎన్టీ రామారావు ప్రాధాన్యత ఇచ్చారని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఉత్తరాంధ్ర నాయకులకు తగిన ప్రాధాన్యతనిస్తూ పదవులకు ఎంపిక చేస్తున్నారని నాగార్జున గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులకు ప్రాధాన్యత కల్పించారన్నారు. కింజరాపు అచ్చం నాయుడు, రామ్మోహన్ నాయుడు, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన కలిశెట్టి అప్పల నాయుడు లాంటి నాయకులకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి కేంద్ర స్థాయిలో పదవులను, కావలి ప్రతిభ భారతిని శాసన సభ స్పీకర్ గా మహిళకు పదవిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రాజకీయంగా నాయకుల ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీలోనే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. నాలుగు దశాబ్దాలుగా నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం గా నిలిచిన అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవితో సత్కరించి తెలుగుదేశం ప్రభుత్వం ఆయన కృషికి గుర్తింపునిచ్చిందని పేర్కొన్నారు. వేలాది ఎకరాల భూములను చదువులకు, వైద్యం కోసం దానం చేసిన అశోక్ గజపతిరాజు లాంటి వ్యక్తి నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తారన్నారు. ప్రస్తుత తెలుగుదేశం పరిపాలనలోనే ఉత్తరాంధ్రలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

## వాస్తవానికి డిఎపి కొరత ఉంది

### ప్రత్యామ్నాయ ఎరువులపై సిద్దంగా ఉండాలి



బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ కాలానికి సంబంధించి పంటలకు అవసరమైన రసాయన ఎరువులు అనగా యూరియా డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులు కాంప్లెక్స్ ఎరువుల్లో ముఖ్యంగా 28 28 ,20 20 0 13, 14 35 14 వంటి ఎరువులను వాడుతున్నారని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు కేవలం యూరియా మరియు డిఏపి మీదే ఆధారపడటం వలన కొంత సరఫరా లో ఉన్నటువంటి లోపాల వలన వాటి డిమాండ్ ఎక్కువగా ఉన్నదని తెలిపారు. కావున దయచేసి రైతులు గమనించవలసినది రసాయని ఎరువులు అంటే కేవలం యూరియా డిఏపి మాత్రమే వాడాలి వాటి వల్లనే పంటలు దిగుబడులు పెరుగుతాయని అనుకోవడం తప్పు. యూరియా డిఏపి లేని స్థానంలో 14 35 14 ,28 28 లేదా 20 20 0 13 కూడా వాడవచ్చును. కాబట్టి ఈ ఎరువులు ప్రస్తుతం మన మార్కెట్లో పుష్కలంగా కలవు. అంతేతప్ప కేవలం ఎరువు అంటే డి ఏ పి యూరియా మాత్రమే అనుకొని అనవసరమైనటువంటి ఇబ్బందులు ,ఒత్తిడి లోనై ఎరువులు లేవనేటువంటి ఇబ్బంది పడవద్దని ఇందుమూలముగా రైతులకు తెలియజేస్తున్నాం.

## బంగారు కుటుంబం అర్హత.. అనర్హత ప్రమాణాలపై గ్రామ సభ

### ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, జూలై 27, మేజర్ న్యూస్: బంగారు కుటుంబ అర్హత ప్రమాణాల పై గ్రామ సభ లో చర్చించడం జరుగుతుందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. ఈ క్రింది సమస్యలలో కనీసం ఒక్కటి అయినా ఉంటే, ఆ కుటుంబం పథకానికి అర్హత పొందవచ్చని తెలిపారు ఎల్పిజి లేని కుటుంబం సంప్రదాయ ఇంధనం అనగా కట్టెలు, బొగ్గు లో పొయ్యి,వాడుతున్నవారు, విద్యుత్ లేని కుటుంబం ఇంట్లో విద్యుత్ కనెక్షన్ లేనివారు, ఆదాయం లేని కుటుంబం ఉద్యోగం, రెంట్, ఇంటరెస్ట్, పెన్షన్ వంటివి ఏదీ లేనివారు అర్హులని తెలిపారు. శుద్ధమైన తాగునీరు అందుబాటులో లేని కుటుంబం తాగునీరు తేవడానికి 30 నిమిషాల రౌండ్ ట్రిప్ అవసరమయ్యే పరిస్థితి, బ్యాంక్ ఖాతా లేని కుటుంబం కుటుంబంలో ఎవరికి బ్యాంక్ ఖాతా లేనివారు అర్హులని తెలిపారు.అలాగే క్రింది దేనైన ఒకటి ఉన్నా ఆ కుటుంబం పథకం నుండి తొలగించబడుతుంది, భూమి కలిగిన కుటుంబం మొత్తం 5 ఎకరాలకన్నా ఎక్కువ భూమి లేదా 2 ఎకరాలకన్నా ఎక్కువ తడిబడి భూమి కలిగి ఉండం,ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో ఏ ఒక్కరైనా ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నట్లయితే,పట్టణ ప్రాపర్టీ మున్సిపల్ ప్రాంతంలో ఆస్తి కలిగి ఉంటే,ఆదాయపు పన్ను చెల్లింపు కుటుంబంలో ఎవరైనా ఆదాయం పన్ను కట్టని వారు,నాలుగు చక్రాల వాహనం కలిగి ఉన్న కుటుంబం వాహనం కలిగి ఉంటే,విద్యుత్ వినియోగం అధికంగా ఉండటం నెలకు సగటున 200 యూనిట్లకన్నా ఎక్కువ విద్యుత్ వినియోగం ఉంటే వారు అనర్హులు అని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు.

# సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**అచ్చుతాపురం, జులై 27, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో వెదురువాడ గ్రామంలో పాల్గొన్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మండల అధ్యక్షులు పీలా తులసిరాం, మండల ఉపాధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ, సర్పంచ్ కొయ్య శ్రీనివాస్,నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జి పటివాడ చిన్నయ్య నాయుడు, సీనియర్ నాయకులు కొయ్య మహాలక్ష్మి నాయుడు,గ్రామ శాఖ అధ్యక్షులు విసరపు శ్రీను, యూనిట్ ఇన్చార్జి కిల్లాడి బాబూజీ,రాయి శ్రీను,మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని ఏడాది పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రాభివృద్ధి ని ఇంటింటికి వెల్లి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో వెదురువాడ గ్రామంలో పాల్గొన్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మండల అధ్యక్షులు పీలా తులసిరాం, మండల ఉపాధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ, సర్పంచ్ కొయ్య శ్రీనివాస్,నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జి పటివాడ చిన్నయ్య నాయుడు, సీనియర్ నాయకులు కొయ్య మహాలక్ష్మి నాయుడు,గ్రామ శాఖ అధ్యక్షులు విసరపు శ్రీను, యూనిట్ ఇన్చార్జి కిల్లాడి బాబూజీ,రాయి శ్రీను,మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని ఏడాది పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రాభివృద్ధి ని ఇంటింటికి వెల్లి ప్రజలకు వివరించారు.

## ఉత్తమ విద్యార్థి శ్వేతాకి అవార్డు ఎంపిక



**మునగపాక, జులై 27, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు,షీల్డ్, నగదు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా పంపిణీ చేశారు, మునగపాక మండలంలో తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన శరగడం సోమేశ్వరరావు, స్వాతి దంపతుల సరస్వతి పుత్రిక శ్వేత పదో తరగతిలో 600కు 594 మార్కులు వచ్చిన సందర్భంగా గణ సత్కారం నిర్వహించారు, మునగపాక చెందిన దొడ్డి సంతోష్ కుమార్తె దొడ్డి భవ్యశ్రీ కు అందజేశారు, ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బుద్ధ శివాజీ, మొల్లేటి రామప్పలనాయుడు, ఎల్లపు సత్యనారాయణ, దాడి జయవాని, ఆడారి వెంకట సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## రైతు సంఘం అధ్యక్షుడిగా ఆడారి మహేష్ ఎన్నిక



**మునగపాక, జులై 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక రైతు సంఘం అధ్యక్షుడిగా ఆడారి మహేష్, ఉపాధ్యక్షుడు ఆడారి శ్రీకాంత్, ఆడారి లక్ష్మణ్ రావు, కార్యదర్శిగా విల్లూరి నర్సింగరావు, కోశాధికారిగా దాడి శివ, లను రాహుల్ గాంధీ కళ్యాణ్ మండపంలో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఆడారి మహేష్ మూడవసారి సంఘ అధ్యక్షునిగా ఎనుకున్నారు, ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు, మూల సంఘాల ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సమావేశంలో నీటి తీరువా చెల్లించమని, రైతు సమస్యలపై ఎల్లప్పుడు పోరాడుతామని, ఉద్యమాలకు పుట్టినిల్లు అయినా మునగపాక రైతు సంఘం రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు పొందిందని, వచ్చిన విశిష్ట అతిథులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్, కర్రీ సాయి కృష్ణ, పెంటకోట విజయ్, మల్ల జయమ్మ, ఆడారి అచ్చం నాయుడు, దిమ్మల అప్పారావు, మల్ల సంజీవరావు, టెక్కలి రమణబాబు, ఆడారి కాశిబాబు, మొల్లేటి సత్యనారాయణ,సూరిశెట్టి కన్నారావు, బొడ్డేడ అప్పలనాయుడు, దాడి ముసలి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ విధానాలతో వైకాపా ఖాళీ ఖాయం

## జనసేన పార్టీలో భారీ చేరికలు...





**అచ్చుతాపురం, జులై 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా...రాంబి ల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాలు సతీష్ కుమార్ నాయకత్వంలో ఎలమంచిలి నియోజవర్గంలో అచ్చుతాపురం మండలం . తిమ్మరాజుపేట. రాజన్నపాలెం. ఎస్సీ జెడ్ ఉద్దపాలెం. తాళ్ల దెబ్బ.గ్రామానికి చెందిన వైకాపా. 500మంది.. మాజీ సర్పంచ జగ్గారావు. మిత్ర మండలి. పైడికొండ ప్రసాద్ నూకరాజు శ్రీను రమేష్ ధనలక్ష్మి. వెంకట్రావు చిన్న వెంకటరావు జగన్నాథం పెంటయ్య చిన్న పెంటయ్య కృష్ణ మాజీ ఇండియన్ ఆర్మీ.శ్రీను. అచ్యుతాపురం మండలంలో వివిధగ్రామంలో. వైకాపా. చెందిన.నాయకులు జన సేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదురులు పాల్గొన్నారు...

## “ముగిసిన ఆడిట్ “ హర్షాన్ని వ్యక్తం చేసిన ఆర్జెడి డాక్టర్ పీ.వీ కృష్ణాజి



**సబ్బవరం, జులై 27, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, సబ్బవరం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో, డాక్టర్ బి సీతాలక్ష్మి, ప్రిన్సిపాల్ ఈ నెల 31న పదవీ విరమణ చేయు సందర్భంగా, అక్టోబర్ 2021 నుండి జూలై 2025 మధ్య కాలానికి సంబంధించిన, ,కళాశాల విద్యాశాఖ విడుదల చేసిన నిధులు తో పాటు విద్యా ప్రమాణాలు పై, జరిగినటువంటి ఆడిట్, సక్రమంగా ఉందని, ముగింపు సమావేశంలో పాల్గొన్నటువంటి, రాజమండ్రి, కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు, డాక్టర్ కృష్ణాజి తెలిపారు.. కళాశాలలో, రాజమండ్రి ఆఫీసుకు సంబంధించిన, . సుబ్రహ్మణ్యం, సుధీర్, వి. సతీష్ కుమార్,. దుర్గాప్రసాద్ తదితరులు, తేదీ 23.7.2025 నుండి 26.7.2025 వరకు ఆడిట్ నిర్వహించి అన్ని రకాల పద్దులు సక్రమంగా వినియోగించుటం పట్ల చాలా సంతోషాన్ని వెల్లడించారు..

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

### - మండల వ్యవసాయాధికారిణి ఎల్ వై కాంతమ్మ

### - ఎరువుల షాపుల ముందు ధరల పట్టిక తప్పనిసరి



**దేవరాపల్లి, జూలై 27, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉన్న లైసెన్సు ఎరువుల దుకాణాలు హేమరైతుడిపో, గ్రోమోర్ షాప్, కాశీపురం లో శ్రీ లక్ష్మీనారాయణ, వెంకటరోహిణి షాప్ లను మండల వ్యవసాయాధికారి ఎల్ వై.కాంతమ్మ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసారు. ముఖ్యంగా ఎరువుల దుకాణ యజమానులు అందరూ రైతులకు తెలిసేలా షాప్ బయట ధరలు పట్టిక పెట్టాలని ఆదేశించారు. రైతులకు బిల్, రశీదు లు ఇవ్వాలని, ఏ రైతుకు ఎరువులు ఇస్తున్నారో బిల్ బుక్ లో ఆ రైతు సంతకాలు తీసుకోవాలి తెలిపారు. రైతుకు ఉన్నా విస్తీర్ణం బట్టి ఎరువులు ఇవ్వాలి అని అన్నారు. ప్రతి రోజూ సాయంకాలం షాప్ మూసి వెళ్లే ముందు స్టాక్ బుక్ లో ఇంకా ఎంత స్టాక్ ఉంది అన్నది రాసి పెట్టాలని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతానికి రైతు సేవా కేంద్రాలలో - 24 టన్నులు, కలిగొట్ల పిఎసిఎస్ లో 24 టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు. వచ్చే రెండు లేదా మూడు రోజుల్లో 7 రైతుసేవా కేంద్రాలకు 70 టన్నులు యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే ప్రైవేట్ షాపు లకు కూడా - 40 టన్నుల యూరియా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు ముద్దాయిలు పట్టివేత

**సబ్బవరం, జులై 27, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం బాట జంగాల పాలెం గ్రామంలో ఓ మహిళ మెడలో బంగారపు తాడును ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు లాక్కొని వెళ్లిపోయారని బెల్లం నాగలక్ష్మి బుధవారం సాయంత్రం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసు వారు దర్యాప్తు చేయగా కోరాడ సూర్యారావు(48) మోహన్ రావు, జైపూర్, కోరా ఫుట్ జిల్లా ఒరిస్సా, మరియు కోరాడ కుమార్, సూర్యారావు ,జైపూర్, కోరాపుట్ జిల్లా, ఒరిస్సా ఇద్దరి నిందితులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపడం జరిగిందని తెలియజేశారు.

# అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా ముంచిన కూటమి ప్రభుత్వం



**పలాస, జూలై 27, మేజర్‌న్యూస్:** అమలు కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిందని స్థానిక వైసీపీ నాయకులు పలువురు ఆరోపించారు.వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలు ప్రకారం..4వ దశ (రచ్చబండ కార్యక్రమం) బాబు ష్యూరిటి – మోసం గ్యారెంటీ..(చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ) అనే కార్యక్రమంలో భాగంగా... పలాస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాలు మేరకు పలాస కాశీబుగ్గ పట్టణ వైఎస్సార్సీపీ నాయకులు ఆధ్వర్యంలో పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 24వ వార్డు మరియు 31వ వార్డుల పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతీ ఒక్క అక్కా చెల్లీ మోసపోయారని,బాబు ష్యూరిటీ – మోసం పక్కా గ్యారెంటీ అనే కార్యక్రమం లో స్థానిక వైసీపీ నేతలు పలువురు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు వైఎస్సార్సీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి సారధ్యంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం వంచన అనే కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదు అని బదులిచ్చారని వారు తెలిపారు.చంద్రబాబు ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో సాధ్యం కాని మోసపురితమైన హామీలు ఇచ్చి పదవిలోకి వచ్చారు కానీ సీఎం అయిన తరువాత ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచారు అనే విషయం ప్రజలకు గుర్తుకు తెస్తూ రచ్చబండ కార్యక్రమం ద్వారా తెలియపరచడం కోసమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని తెలిపారు.ప్రజల పక్షాన నిలిచి,మీ తరుపున పోరాడి మీకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ వద్దకు పంపించి,మీ తరఫున పోరాడి,మీకు ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేవిధంగా మీకు న్యాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరుగుతుందని అందుకే నేడు వైసీపీ నాయకులు అంతా మీ ఇళ్ళ వద్దకు రావడం జరిగిందని అని తెలిపారు.ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని,మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయ కుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలల పాలనలో రాష్ట్ర ప్రజలకు నయవంచన చేసారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు బడగల బల్లయ్య, 31వ వార్డు కౌన్సిలర్ జోగి.సతీష్, వైఎస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నర్తు వెంకటరమణ,మునిసిపల్ వైస్ ఛైర్మన్ బోర బుజ్జి,వైఎస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు,కౌన్సిలర్ గుజ్జు జోగారావు, మునిసిపల్ విప్ దుర్గా శంకర్ పండా,వైఎస్సార్సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు తూముల శ్రీనివాసరావు,వైఎస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లా సురేష్, స్థానిక 24వ మరియు 31వ వార్డుల నాయకులు మల్ల చిన్న,ఐతే.ఈశ్వరరావు, కింతల.జనార్ధన, మార్పు.ఆదినారాయణ, కాళ్ళ.తిరుమల, బెవర.కృష్ణ, ఎండయ్యా, వైఎస్సార్సీపీ మునిసిపల్ కౌన్సిలర్లు సనపల సింహాచలం,బోనెల చంద్రమ్మ రాము,బెల్లాల శ్రీనివాసరావు,దున్న నిర్మల సత్యం,కర్రి మాధవరావు,సవర సోమేశ్వరరావు, పప్పుల ప్రసాద రెడ్డి, వైఎస్సార్సీపీ ఎస్.సి సెల్ పలాస నియోజకవర్గం అధ్యక్షుడు వాయిలపల్లి శ్రీనివాస్, వైఎస్సార్సీపీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్,వైఎస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బిరాటి.వల్లభరావు, వైఎస్సార్సీపీ పట్టణ కార్యదర్శి రంది.రాజారావు, మార్పు రాము, వైఎస్సార్సీపీ నాయకుడు తంగుడు కనకరాజు,సాసుమాను. శ్యాంసుందర్, వైఎస్సార్సీపీ పట్టణ ఎస్ సి సెల్ అధ్యక్షుడు బోనెల.గణపతి స్థానిక 24 మరియు 31వ వార్డుల నాయకులు యళ్ల సంతోష్, లండ.పాపారావు, ఉర్ణాన.వెంకట్, కొత్తపల్లి.వాసు తలగాన గంగయ్య,మల్ల నానాజీ,ఉర్ణాన.కిషోర్, జోగి.రమణ,జోగి.జోగరావు,జోగి.ప్రసాద్,లక్కపిట్ల .రాంబాబు,తలగాన రాజు తదితరులు పాల్గొన్నారు

## యారబాడులో" ప్రేమ తరు" కార్యక్రమం..

**నరసన్నపేట, జూలై 27, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా మొక్కలు నాటే ప్రేమ తరు కార్యక్రమం లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థ ల రాష్ట్ర అధ్యక్షులు ఆర్. లక్ష్మణరావు కార్యాచరణ లో భాగంగా జిల్లా అధ్యక్షులు సూర.రామచంద్ర రావు సూచన తో సాయి యువత చే ఆదివారం నరసన్నపేట జోన్ పరిధిలోని యారబాడు



గ్రామంలో ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డీ లాబ్ వారు సుమారు 150 పండ్ల మొక్కలు అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వటవృక్ష ఇంచార్జీ ఆర్. రమణ మూర్తి, జోనల్ ఇంచార్జీ రమణ, మందిర కన్వీనర్లు రామారావు, శంకర్ ,ఈశ్వరరావు, రామకృష్ణ, ఆర్. రమణమూర్తి, గ్రామ కోరుకొండ శాంతారావు, వై వి ఎస్ శ్రీధర్, వై మోహన్ రావు, వై. ఆనంద్ రావు పెద్దలు, యువత,మహిళలు పాల్గొన్నారు.

## 'తెప్పల'కు శ్రీశ్రీ కళావేదిక పురస్కారం

**పలాస, జూలై 27, మేజర్‌న్యూస్:** స్థానిక జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి శ్రీ శ్రీ కళా వేదిక పురస్కారం



లభించింది.విశాఖపట్నం శుభం ఫంక్షన్ హాల్ లో ఆదివారం 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక 150 వ జాతీయ శతాధిక కవి సమ్మేళణం లో పలాస కు చెందిన సీనియర్ రచయిత, కవి,జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి పాల్గొని 'ఘన సంస్కృతి మన సంస్కృతి' అను కవితను గానం చేసి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్,జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం,చిట్టి లలిత,జాతీయ ప్రధానకార్యదర్శి డా.పార్థసారథి,విశాఖ జిల్లా అధ్యక్షులు కొలచిన రామ జగన్నాధ్ తదితరులు చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు.

## వ్యవసాయ విద్యుత్ తీగల చోరి..



**పోలాకి, జూలై 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం గోల్లలవలస లో విద్యుత్ తీగలు చోరీ జరిగిందని రైతులు తెలియజేశారు. 14 వ్యవసాయ బోరుల విద్యుత్ తీగలు చోరీకు ఆందోళన చెందుతున్న రెత్తులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించారు. శనివారం రాత్రి దొంగతనం జరిగినట్టు నిర్ధారణకు వచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎసిఎస్ డైరెక్టర్ పైడికి సన్మానం



**ఆమదాలవలస, జూలై 27, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన మండల జనసేన పార్టీ అధ్యక్షులు పైడి మురళీమోహన్ కొత్తకోట పిఎసిఎస్ డైరెక్టర్ గా నియమించబడడంతో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చేసిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ సామాన్య జనసైనుకుడిగా ప్రయాణం మొదలు పెట్టి జనసేన నాయకుడుగా ఎదిగిన మురళీమోహన్ కు కూటమి ప్రభుత్వంలో డైరెక్టర్ గా నియమించడంపై అభినందనలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ జనసేన అండగా ఉంటుందన్నారు. నిజమైన కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భరోసా కనిపిస్తున్నారు అని చెప్పేందుకు డైరెక్టర్ గా నియమించబడటమే ఉదాహరణగా చెప్పుకోవచ్చు అన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావం, సామాజిక న్యాయంతో పనిచేస్తున్న మురళీమోహన్ ఈ పదవి లభించడం ఎంతో ఆనందయకమన్నారు. రైతుల శ్రేయస్సు కొరకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సకాలంలో రుణాలు అందజేసి ఎందుకు కృషి చేయాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తులగపు ధనుంజయ, సంగంశెట్టి తేజేశ్వరరావు, కార్యదర్శులు బగ్గు అప్పలరాజు, మురాల మిన్నరావు ,రామకృష్ణ,రాజు సత్యా, బొంగు అన్నంనాయుడు వీరమహిళలు సునీత, రోజా మండల జనసైనికులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన సచివాలయం సిబ్బందికి బుద్ధుడి షీల్డ్, సాల్వాలతో సత్కరించారు



**సబ్బవరం, జులై 27, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం బాట జంగాలపాలెం గ్రామ పంచాయతీ సచివాలయంలో ఉద్యోగస్తులగా ప్రజలకు. మంచి సేవలు అందించి 5,5 సంవత్సరాల సేవలందించి. వివిధ గ్రామాలకు బదిలీ అయినటువంటి సచివాలయం స్టాప్ అందరిని ఈరోజు అనగా శనివారం నాడు పంచాయతీ పాలకవర్గం సమక్షంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజ లు సమక్షంలో వారికి చిన్న సత్కారం అభినందనలు ఈ కార్యక్రమంలో చేయడం జరిగినది.ఐదుగురికి బుద్ధుడు షీల్డు బహుకరించడం జరిగినది. అదేవిధంగా కొత్తగా జాయిన్ అయిన వారిని స్వాగతిస్తూ సాల్వలతో స్వాగతించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంల. పాల్గొన్నవారు. పడాల వెంకటరమణ సర్పంచ్ డి ఆనంద రావు సెక్రెటరీ. రామప్పారావు వీఆర్వో. వార్డ్ మెంబర్లు గొర్ల నూకరాజు నకిరే బోయిన ఈశ్వరరావు . బలిరెడ్డి నూకరాజు నాగులపల్లి కోటిలింగం స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ తూట్టనూకరాజు కూటమి నాయకులు తాడి రమణ పందిరిపల్లి రాము, సచివాలయం సిబ్బంది అంగనవాడి టీచర్ రమణమ్మ విలేజ్ సర్వే ర్ ఆసిఫ్, ఏఎన్ఎమ్ శాంతి , ఆశా వర్కర్ భవానీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుల కుటుంబాలకు కరణం ధర్మశ్రీ పరామర్శ



**అచ్చుతాపురం, జులై 27, మేజర్‌న్యూస్:** చోడవరం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఇటీవల స్వర్గీయ మాజీ ఎంపీపీ చంటిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంటిబాబు కుమారుడు శేఖర్‌బాబును కలసి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా సేవలందించిన మాజీ ఎంపీపీ చంటిబాబు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు మాస్టర్ బాబును కలసి ఆశీస్సులు తీసుకున్నారు. తదుపరి, మాజీ ప్రాథమిక సహకార సంఘం (పిఏసీస్) ప్రెసిడెంట్ గిరిబాబును కలసి పార్టీకి అవసరమైన సహకారాన్ని కోరారు. అలాగే మాజీ జడ్పీటీసీ, మాజీ సమితి అధ్యక్షుడు సత్యంరాజు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనుబాబు, సీనియర్ నాయకుడు నెట్టెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో పవర్ కట్

**రావికమతం, జూలై 27, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని నర్సీపట్నం డివిజన్ ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు ఆదివారం తెలిపారు. తోటకూర పాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ పై వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

### ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



**అచ్చుతాపురం, జులై 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. సుపరిపాలల్లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమం, ఎలమంచిలి నియోజకవర్గ అచ్చుతాపురం మండలం నునపర్తి గ్రామం లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఎలమంచి లి నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు రాష్ట్ర కార్యదర్శి విశాఖ తూర్పు నియోజకవర్గ పరిశీలకులు రాజాన రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు బూత్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న భారత క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవర పాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, భారత్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి, ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వమ్మలి పి ఏ సి ఎస్ చైర్మన్‌గా నందారపు సన్యాసిరావు



**వి మాడుగుల, జులై 27, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం వమ్మలి పి ఏ సి ఎస్ చైర్మన్ నందారపు సన్యాసిరావు పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు ఈ ప్రమాణ స్వీకారం శాసనసభ్యుల బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్లగా చామంతు ల పర మేశ్వరరావు నర్సింగరావు ధర్మశెట్టి సీతారాం ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి మాడుగుల మార్కెటింగ్ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు ఈ కార్యక్రమానికి పలువురు మండలంలో ముఖ్య నాయకులు సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులుటిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్యం దిశగా స్వర్ణ పంచాయతీల డేటా ఎంట్రీ



**రావికమతం, జూలై 27,మేజర్‌న్యూస్:** మండలంలో స్వర్ణ పంచాయితీల డేటా ఎంట్రీ లక్ష్యానికి చేరువులో ఉందని మండల డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఆదివారం తెలిపారు. కొత్తకోటలో కొనసాగుతున్న డేటా ఎంట్రీని ఆయన పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 28 పంచాయతీలలో 16వేల 995 నిభాషా గృహాలకు సంబంధించి చెల్లించాల్సిన ఇంటి పన్ను, ఎంతవరకు చెల్లించిన పన్ను మొత్తం, ప్రతి ఇంటి యజమాని ఆధార్ నెంబర్ నమోదు తదితర వివరాలు ప్రభుత్వం రూపొందించిన స్వర్ణ పంచాయితీల యాప్ లో నమోదు చేయాల్సి ఉంది ఇంతవరకు 14 వేల 235 నివాస గృహాల వివరాలు నమోదు చేసేమని ఆయన చెప్పారు. ఇంకను 2760 ఇళ్ల వివరాల డేటా ఎంట్రీ చేయాల్సి ఉందని డిప్యూటీ ఎండిఓ వివరించారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ సునీత రాణి




**చింతపల్లి, జూలై 27, మేజర్‌న్యూస్:** విద్య ద్వారానే బాలికల సాధికారత కు పునర్జీవం వస్తుందని, వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ సునీత రాణి అన్నారు. మండలంలోని తమ్మంగుల పంచాయితీ పరిధిలోని వర్తనపాడు, కిమిలిసింగి, తమ్మంగుల గ్రామాలలో తల్లిదండ్రులతో వాస వ్య మహిళా మండలి ఆధ్వర్యం లో గ్రామస్థాయిలో ఆదివారం అవ గాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలే బాల్య వివాహాల నివారణ చేయడంతో పాటు, విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ ఆర్థిక స్వావలంబన బలో పేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. తల్లి దండ్రులకు బిడ్డల పట్ల, వారి భవిష్యత్తును మెరుగు పరచడం ద్వారా విద్య, ఉపాధి రంగాలలో బాలికలు ఉన్నత సాధికారత సాధిస్తారని తెలిపారు. బాలికల భవిష్యత్తు ను మెరుగు పరచడమే వాసవ్య మహిళా మండలి ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి సుబ్బా రావు, కౌన్సిలర్లు సంగీత, సంధ్య, కో ఆర్డినేటర్లు అలేఖ్య ,మంగ కుమారి, సన్యాసమ్మ,మంగ ,పంతులమ్మ , స్వప్న పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ సింధరి మల్లేశ్వర రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతలకు ఎరువులు - పేద రైతులకు మొండి చెయ్యి..

## పిఎసిఎస్ అధ్యక్షుని స్వగ్రామంలోనే పక్కదారి పడుతున్న యూరియా పంపిణీ





**వజ్రపుకొత్తూరు/పలాస, జూలై 27, మేజర్‌న్యూస్:** ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో వరి పంటకు అవసరమైన యూరియా ఎరువు అవసరమైనప్పటికీ, ప్రభుత్వం సరఫరా చేసే కేంద్రాలైన రైతు భరోసా,పిఎసిఎస్ ద్వారా అందాల్సిన యూరియా ఎరువు పక్కదారి పడుతుంది.. ఒకప్పుడు గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారికి వ్యతిరేకంగా సహకార సంస్థను ఏర్పాటు చేశారు.ఈ సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా విత్తనాలు,ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేసే బాధ్యత కూడా చేపట్టబడింది.వైయస్సార్సీపీ ప్రభుత్వం లో రైతు సేవా కేంద్రాలు స్థానంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.వాటి ద్వారా నేరుగా ఆయా గ్రామాల్లో రైతులకు విత్తనాలు,అవసరమైన ఎరువులు,పురుగు మందులు పంపిణీ చేయబడేవి.నేడుకూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు తెలియకుండా రైతు పేరు మీదే ఎరువులు ఇస్తున్నట్లు బిల్లులు రాసి వాటిని నచ్చినవారికి అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో యూరియా అందక రైతుల్లో ఆందోళన నెలకొంది.ఇదే అదునుగా కొంతమంది వ్యాపారులు ధరలను ఇష్టానుసారంగా పెంచేసి అమ్మకాలు సాగించడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ నూతన అధ్యక్షుడు సొంత పంచాయతీ బెండి పరిధిలో గల మహాదేవపురం,బట్టుపాడు గ్రామాలకు చెందిన అధికార పార్టీ రైతులు స్థానిక రైతులు పేర్లు జాబితాలో రాసుకొని,మా రైతులందరికీ యూరియా కొరత ఉందని,మాకు అందజేస్తే అందరూ పంచుకుంటామని చెప్పి,కొత్తగా వచ్చిన వ్యవసాయ అధికారుల కి మభ్యపెట్టి సుమారు 200 యూరియా బస్తాలు ట్రాక్టర్ ద్వారా ఇండ్లకు తీసుకువెళ్లి వారి సమీప బంధువులకి,ఇతరులకు అమ్ముకున్నట్లు స్థానిక రైతాంగం నుంచి ఆరోపణలు వినవస్తున్నాయి.ఓవైపు ప్రైవేట్ యూరియా ధరలు అధికంగా ఉండడంతో.. ప్రభుత్వం అందించే రాయితీ యూరియా ఎరువులు పొందేందుకు ఆశగా ఎదురు చూస్తున్న రైతాంగానికి రైతు భరోసా కేంద్రం ద్వారా అందజేయవలసిన యూరియా ఎరువు అధికార పార్టీకి చెందిన రైతులు నిబంధనలను తుంగలో తొక్కి కొల్లగొట్టిన తీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.రైతు సేవా కేంద్రాల్లో ఉండవలసిన ఎరువులు తెలుగుదేశం పార్టీ నేతల ఇళ్లను గోడౌన్ లు గా మార్చుకుంటున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.సకాలంలో రైతుకు అందజేయవలసిన యూరియా బస్తాలు పక్కదారి పట్టిన తీరుపై రైతులు మండిపడుతున్నారు.వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షుడిగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కె.సురేష్ సొంత పంచాయతీలోనే సక్రమంగా యూరియా ఎరువు పంపిణీ కాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ విషయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తోపాటు జనసేన పార్టీ నేతలు కూడా జోక్యం చేసుకొని సకాలంలో రైతులకు యూరియా బస్తాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.


# చిన్నారి తెప్పల చిద్వికి శ్రీశ్రీ కళావేదిక ఘన సత్కారం



**పలాస, జూలై 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం శుభం ఫంక్షన్ హాల్ లో 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక 150 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో భాగంగా పలాస కు చెందిన కళాకారులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తి మనుమరాలు చిరంజీవి తెప్పల చిద్విలాషిని రెండు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించి వేదిక ప్రశంసలు,సభ ప్రశంసలు పొందింది.ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం,చిట్టి లలిత,జాతీయ ప్రధాన కార్యదర్శి డా.పార్ధసారథి,జిల్లా అధ్యక్షులు రామ జగన్నాథ్ చేతుల మీదుగా దుశ్శాశాలువా,ప్రశంశా పత్రం,జ్ఞాపిక, పుష్పమాలతో సత్కరించారు.చిరు ప్రాయంలోనే ఘన సత్కారం పొందిన తెప్పల చిద్విలాసిని కి పలువురు అభినందనలు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం

## పాల్గొన్న గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి





**మెంటాడ, జూలై 27, మేజర్‌న్యూస్:** మెంటాడ మండలం, జక్కువ గ్రామంలో ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను కొన్ని అమలు చేశామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అన్నదాత సుఖీభవ కూడా అందిస్తామని అన్నారు. అనంతరం కొత్తగా నియమితులైన వ్యవసాయ సహకార సంఘం జక్కువ మరియు మెంటాడ అధ్యక్షులును ఆని పిల్లి సత్యం, గొర్లి ముసలి నాయుడు డైరెక్టర్ లు బాయ్ వెంకటరావు, కుంచాడ వెంకటరమణ మన్నెపురి రామచంద్ర రెడ్డి ఆదినారాయణ మంత్రి సంధ్యారాణి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో మెంటాడ టిడిపి మండలం పార్టీ అధ్యక్షులు చాలుమూరి వెంకట్రావు , అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం సాలూరు ఏయంసి డైరెక్టర్ జె.వెంకట రాజు , మండల టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకితభావం అవసరం



**ఆమదాలవలస, జూలై 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగి తమ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని డి.ఎస్.పి వివేకానంద అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో గల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది బదిలీపై వేరొక ప్రాంతానికి వెళ్లడంతో వారందరినీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వృత్తి అనేది సమాజంలో మంచి గుర్తింపు పొందిందని, ఇలాంటి వృత్తిలో మంచి ప్రవర్తనతో నడుచుకోవాలన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మంచి సేవలను ప్రజలకు అందజేయాలన్నారు. బదిలీపై వెళ్తున్న సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు, కాంతారావు, ప్రవళిక, దమయంతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన




**మెలియాపుట్టి, జూలై 27, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు,మెలియాపుట్టి ఎస్సై. రమేష్ బాబు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలోని వసుంధర గ్రామంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు . వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు, మత్తు పదార్ధాలు, రోడ్డు ప్రమాదాల పై గ్రామములో అవగాహన కల్పించారు. అతివేగం, త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా, వాహనపత్రాలు లేకుండా, మధ్యంసేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతీఒక్కరూ శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్రవాహనం నడపరాదని తెలిపారు. వాహన ప్రమాదాలు అధికసంఖ్యలో జరగడానికి ఒకకారణం.. వాహనాలు నడుపుతూ సెల్ఫోన్లో మాట్లాడటమేనని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపట్ల అవగాహన అవసరమని కొన్ని ఫేక్ ఫోన్ కాల్స్ మాట్లాడుతూ వారు అడిగిన సమాచారం అందించి ఖాతాలలో ఉన్న నగదు నష్టపోతామని, అటువంటివాటిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అరకులోయ, జూలై 27, మేజర్‌న్యూస్:** భద్రాచలంలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆదివారం దర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన భద్రాచలం దేవస్థానంను సందర్శించారు. భద్రాచలంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారాముల వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తి భావంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం సందర్శించిన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాంగుడ గ్రామపంచాయతీ సర్పంచ్ తెరవాడ.వెంకట్రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగేని.నాగరాజు, సాయి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృభూమి రక్షణ, అంతర్గత భద్రత కోసం పోరాడే వ్యవస్థ సిఆర్పిఎఫ్

**సిఆర్పిఎఫ్ 87వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో**

**సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత**




**చింతపల్లి, జూలై 27, మేజర్‌న్యూస్:** మాతృభూమి రక్షణ కోసం అంతర్గత భద్రత కోసం ప్రాణాలకు తెగించి పోరాడే వ్యవస్థ సి ఆర్ పి ఎఫ్ సైనిక వ్యవస్థ అని సిఆర్పిఎఫ్ బి కంపెనీ 234 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత అన్నారు. సిఆర్పిఎఫ్ 87వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా చింతపల్లి బీ కంపె నీ 234 బెటాలియన్ కమాం డెంట్ మనోజ్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత ముందుగా క్యాంపస్ లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆ వాలీబాల్ టోర్నమెంట్ లో అన్న వరం, చింతపల్లి టీంలు పాల్గొన్నా యి. ఇందులో చింతపల్లి టీం విజేతగా నిలిచింది. తర్వాత క్విట్ ఇండియా సైకిల్ రేసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం చింతపల్లి పాత బస్టాండ్ కూడలి నుంచి చిన్నగెడ్డ గ్రామం వరకు సాగింది. ఈ కార్యక్రమం తరపున పిల్లలకు సైకిల్ రేస్ నిర్వహించగా, ఆ రేస్ లో ప్రధమ విజేతగా హేమంత్, ద్వితీయ విజేతగా దావీదు, తృతీ య విజేతగా యోగి లు నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృ భూమి రక్షణ కోసం, అంతర్గ త భద్రత కోసం సిఆర్పిఎఫ్ సహా పోలీసు వ్యవస్థలు పోరాడు తున్నా యన్నారు. శాంతి భద్రతల పరి రక్షణలో నిరం తరం పనిచేస్తున్న వ్యవస్థ పోలీస్ (సిఆర్పిఎఫ్) వ్యవస్థ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలనే సంకల్పంతో బోర్డర్ లో ఎంతోమంది వీరులు రక్షకు లుగా ఉన్నారన్నారు. గ్రామాల లో సైతం చెడును రూపు మా పాలనే లక్ష్యంతో సిఆర్పిఎఫ్ పనిచేస్తుందన్నారు. ఇందులో భాగం గా గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

**హామీలు విస్మరించడంతో చంద్రబాబుపై ప్రజలు ఆగ్రహం**



**అక్కయ్యపాలెం, జూలై 27, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు స్థాయిలో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 46వ వార్డు శాంతినగర్ నూతన ఫంక్షన్ హాల్ లో వార్డు అద్యక్షుడు బలిరెడ్డి గోవింద్, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ వార్డ్ కార్పొరేటర్ కట్టమూరీ సతీష్ గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయకుండా,ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను, రెడ్ బుక్ రాజ్యాంగా అరాచకలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన పథకాలు అమలుచేసి ప్రజలకు సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపించారు అని అన్నారు.. చంద్రబాబు ఏడాది కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు , సూపర్ సిక్స్, బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీలి అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని పథకాలు అమలు చేయకుండా పేదల జీవితాలు తో ఆడుకుంటున్నారు అని తెలిపారు. చంద్ర బాబు నాయుడు ఎప్పుడూ అధికారం లోకి వచ్చిన ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో వివరించి , కూటమి ప్రభుత్వము అమలకాని హామీలు ఇచ్చిన బాబు షూరిటీ - మోసం గ్యారంటీ పేరుతో ఉన్న కరపత్రాన్ని పార్టీ నాయకులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు, సేనాపతి అప్పారావు, పామేటి బాబ్జి మరియు దూది నర్సింగరావు, కొరువాడ చిన్న లావణ్య, బొట్ట రాజు, శ్రీను, ఈశ్వర రావు, రామారావు, కోట రామారావు, సీతయ్యరెడ్డి, అప్పిరెడ్డి, జి.అప్పారావు, దుర్గాభవాని, ఎం.వి రమణ, గ్రామ సభ్యులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రాజరాజేశ్వరి అమ్మవారి మహోత్సవాలు



**పరవాడ, జూలై 27, మేజర్‌న్యూస్:** మూడు రోజులుగా ఫార్మాసిటీ లో గల రాజరాజేశ్వరి మాత ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, హెూమాలు ఆదివారం మూడవ రోజు పూర్తయ్యా యి. మూడవరోజు ఆది వారం ఉదయాన్నే ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి మూడవరోజు హెూమాలు పూర్ణా హుతి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ ప్రతినిధులు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం చంద్రబాబుతోనే సాధ్యం

**తెదేపా రాష్ట్ర కార్యదర్శి, జి సి సి మాజీ చైర్మన్ ప్రసాద్**



**చింతపల్లి, జూలై 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ను అభివృద్ధి పరచడమే కాకుం డా, అక్కడి నాయకులకు గౌరవం కల్పించడం లోనూ తెదేపా ముందుంటుందని, అలా తనకంటే గౌరవప్రదమైన స్థానాలలో నాయకులను ఉంచడంలో సి.ఎం., నారా చంద్రబాబు నాయుడు ముందు వరుసలో ఉంటారని మరో మారు రుజువైందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ యం వి వి ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ రాష్ట్రానికి అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండడం శుభపరిణామం అన్నారు. ఆయన నాయక త్వంలో ఉత్తరాంధ్రకు మళ్లీ మంచి రోజులు వచ్చాయ న్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన అశోక్ గజపతిరాజు ను గోవా గవర్నర్ గా పంపడం కింజారపు రామ్మోహన్ నాయు డుని కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పల నాయుడుని ఎంపీగా అవకా శం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయ న్నారు. అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయన ను అన్యాయంగా ఇబ్బంది లకు గురిచేయడం బాధాకర మని వ్యాఖ్యానించారు. గతం లో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిం దని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ నేడు చంద్ర బాబు నాయుడు నాయ కత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖ కు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొల్పబడడం గర్వకారణమన్నారు. ఇది తెదేపా అధినేతగా, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గార్ల నాయక త్వం వల్లే సాధ్యమైందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శన మన్నారు. గతంలో లోక్ సభ సభాపతిగా కీర్తిశేషులు బాల యోగిని నియమించడం, నేడు గోవా గవర్నర్ గా అశోక్ గజపతి రాజుకి అవకాశం కల్పించడంలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు అభినందనీయు డన్నారు. ఇతర ఏ పార్టీలోనూ లేని అవకాశాలు తెదేపాలో ఉన్నాయన్నారు. శ్రమకు తగిన గుర్తింపు ఉన్న పార్టీ తెదేపా అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రతి ఒక్కరూ నమ్ముతున్నారని, ఇందులో భాగంగానే సార్వత్రిక ఎన్నికలలో 151 స్థానాలు ఉన్న వైకాపాను 11 స్థానాలకు పరిమితి చేసి ప్రజలు తెదేపా కు అధికారం అప్పగించారని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు.

## కొత్తకోటలో సుపరిపాలనలో తొలి అడుగు



**రావికమతం, జూలై 27, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట గ్రామంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంటింటికి టిడిపి నాయకులు కార్యకర్తలు, వెల్లారు. గడచిన ఏడాది లో రాష్ట్ర ప్రభుత్వం హయాంలో అమలు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్ లు, పెన్షన్ పెంపు, తల్లికి వందనం తదితర కార్యక్రమాలను వివరించారు. అతి తొందరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాలను అమలు చేస్తామన్నారు..

## మత్స్యకారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే లోకం





**పూసపాటిరేగ, జూలై 27, మేజర్ న్యూస్:** అభివృద్ధికి నోచుకోని జగన్ పాలనకు ప్రజలు ముగింపు పలకడంతో పీడ విరగడయిందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పతివాడ పంచాయతీ శివారు మత్స్యకార గ్రామమైన పతివాడ బర్రిపేటలో కోట్ల నిధులతో పీఎం ఎమ్మెస్ వై నిధులతో మంజూరైన బహుళార్థ రక్షణ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా అస్తవ్యస్త పాలన వలన రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని, దీనితో జగన్కు ప్రజలే తగిన బుద్ధి చెప్పారని ఫలితంగా జగన్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో రాష్ట్రానికి పీడ విరగడయినట్లు ఎమ్మెల్యే మాధవి ఘాటుగా విమర్శించారు. ప్రజలు ఎంతో విజ్ఞతతోకూటమి ప్రభుత్వం కు అధికార పగ్గాలు చేపట్టేందుకు అవకాశం కల్పించడంతో రాష్ట్రంలో సుస్థిరమైన పాలన, అభివృద్ధికి అవకాశం ఇచ్చినట్లు అయిందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గానికి తనను మొదటి మహిళా ఎమ్మెల్యేగా ఎన్నుకోవడంతో ఎంతో అభివృద్ధి చేయడానికి నిస్వార్థంతో సేవ చేసేందుకు ముందుకొచ్చినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికే నియోజకవర్గంలో ఉన్న తాగునీటి సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు స్పష్టం చేశారు. గ్రామానికి మత్స్యకారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధునాతన సదుపాయాలతో కూడిన బహుళార్థ రక్షణ ప్రయోజన భవనానికి భూమి పూజ చేయడం హర్షదాయకమన్నారు. ఈ భవనం నిర్మాణంతో పాటు మత్స్యకారులు కావలసిన సదుపాయాలు, ఫిష్ ఫారం పాండ్లు, జిపిఎస్ వంటి అధునాతన సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మాధవి గతంలో మత్స్యకారులు ఉపాధి లేక వలస వెళ్లే వారిని ఫలితంగా వేరువేరు ప్రాంతాల్లో వేటాడే వారికి జీవితంపై భరోసా ఉండేది కాదని, మత్స్యకార్లకు అవసరమైన ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.మత్స్య కార గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో కూడా తాగునీటి ఇబ్బందులు సమస్త వెంటాడుతున్నందున 2028 నాటికి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా శుద్ధ జలాలను అందించడమే తన ముందున్న లక్ష్మన్నారు. ఇప్పటికే కలెక్టర్ తో పాటు ఇంచార్జ్ మంత్రి అనిత తో మాట్లాడి జిల్లాలో మినరల్ ఫండ్ కింద రూ. 50 లక్షలు అవసరమని మాట్లాడగా లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బర్రిపేట గ్రామానికి లక్షల మంజూరు చేస్తున్నట్లు ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతరం గ్రామస్తులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, తాసిల్దార్ ఎన్వి రమణ, జనసేన మండల సమన్వయకర్త శివ,సర్పంచులు దేశెట్టి గణేష్, రౌతు శ్రీరామ్మూర్తి, నాయకులు పతివాడ శ్రీనివాసరావు, దుర్గా, జమరాజు, తెదేపా నాయకులు ఈశ్వరరావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఏ సిఎస్ చైర్మన్‌ల ప్రమాణస్వీకారం



**నక్కపల్లి, జులై 27, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పిఏ సిఎస్ చైర్మన్ ల ప్రమాణస్వీకార కార్యక్రమం నక్కపల్లి మండలంలో, హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై, పదవీ బాధ్యతలు చేపట్టిన10 పిఏ సిఎస్ చైర్మన్ లతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్నీ బాలాజీ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొని పిఏ సిఎస్ చైర్మన్ లకు మంత్రి అనిత,ఎం.పి సిఎం రమేష్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయకులు నుండి కార్యకర్తలు వరకు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు వస్తున్నాయన్నారు.పిఏ సిఎస్ చైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తక్కువ వడ్డీతో రుణాలు, విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటు ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పిస్తోందని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత ప్రభుత్వంలో అభివృద్ధికి తావు లేకపోయినా, ఇప్పుడు పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఎం.పి సిఎం రమేష్ మాట్లాడుతూ2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుందని, దాంతో వేలాది ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం సింగపూర్ పర్యటన చేపట్టిన విషయాన్ని తెలియజేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎవ్వరినీ అక్రమంగా అరెస్ట్ చేయడం లేదని,సీఎం పర్యటిస్తే,పరదాలు లేవని, ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాలుగు మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ కణాల పరిశోధనకు పి.హెచ్. డి ప్రదానం




**లక్కవరపుకోట, జులై 27, మేజర్‌న్యూస్:** శాస్త్రీయ ఆశయంతో విద్యా ప్రతిభను మిళితం చేస్తూ, అంకితభావంతో కూడిన ఎల్. కోట మండలం కిత్తన్నపేట గ్రామానికి చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకురాలు నిస్సి షరోన్ కండవల్లి ఔషధ రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ పి. నారాయణ రెడ్డి పర్యవేక్షణలో విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో (హైదరాబాద్ క్యాంపస్) పరిశోధన పూర్తిచేసి పి. హెచ్. డి అవార్డు అందుకున్నారు. ఈ విషయం ఫోన్ ద్వారా ఆదివారం విలేకర్లకి ఆమె తెలిపారు క్యాన్సర్ నిరోధక మరియు న్యూరోప్రొటెక్టివ్ ఔషధ అభివృద్ధికి ఆశాజనకమైన క్రొత్త మార్గాలను గురించి పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాట్లు ఆమె తెలిపారు. నిస్సి షరోన్ ప్రస్తుతం దుబాయ్ లో ప్రఖ్యాత జెమ్స్ విద్యాసంస్థలో కెమిస్ట్రీ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ఆమె పరిశోధన క్రోమీన్-ఆధారిత హైబ్రిడ్ సమ్మేళనాల సంశ్లేషణ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఇది ఔషధ రసాయన శాస్త్రంలో ముందంజలో ఉన్న ఒక రంగం. ఒక కొత్త మాలిక్యులర్ హైబ్రిడైజేషన్ టెక్నిక్ ఉపయోగించి, స్వతంత్రంగా క్రోమీన్-కార్బజోల్, క్రోమీన్-నాఫ్థల్ మరియు డైమిథైలామినో ప్రత్యామ్నాయ క్రోమీనోపిరిడిన్‌లతో సహా కొత్త తరగతుల సమ్మేళనాలను సంశ్లేషణ చేయటం తన పరిశోధన ప్రత్యేకతగా నిపుణుల కమిటీ అభివర్ణించింది. ఈ సమ్మేళనాలు మెరుగైన జీవసంబంధ కార్యకలాపాలను ప్రదర్శించాయి మరియు సరళమైన, అధిక-దిగుబడి గల వన్-పాట్ రియాక్షన్ ద్వారా అభివృద్ధి చేయబడి గణనీయమైన పురోగతిని సూచిస్తుంది అని తన పరిశోధనా ప్రామాణికతను విపులీకరించారు. ఔషధ అభివృద్ధిలో దాని సామర్థ్యం మరియు ఆచరణాత్మక అనువర్తనానికి విలువైన పద్ధతి అని తన పరిశోధనలో నిర్ధారించారు. అత్యంత ఉత్తేజకరమైన ఆవిష్కరణలలో, N,N-డైమిథైలామినో కణ విభజనలో అవసరమైన ప్రోటీన్ మరియు క్యాన్సర్ చికిత్సలో కీలక లక్ష్యం అయిన ట్యూబులిన్ యొక్క కోల్చిసిన్ బైండింగ్ సైట్‌కు ఎంపిక చేసిన బైండింగ్‌ను ప్రదర్శించాయి. ఈ పరస్పర చర్య అధునాతన మాలిక్యులర్ డాకింగ్ మరియు డైనమిక్ సిమ్యులేషన్ అధ్యయనాల ద్వారా ధృవీకరించబడింది, ఇది సమ్మేళనాల నిర్మాణ స్థిరత్వం మరియు ఔషధ సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది అని తన పరిశోధనలో నిరూపించారు. క్రోమీన్-కార్బజోల్ యొక్క మరింత జీవసంబంధమైన మూల్యాంకనం అల్జీమర్స్ వంటి న్యూరోడిజెనరేటివ్ వ్యాధుల పురోగతికి కేంద్రంగా ఉన్న ఎంజైమ్‌లైన ఎసిటైల్‌కోలినెస్టెరేస్ మరియు బ్యూటిరిల్‌కోలినెస్టెరేస్‌లకు వ్యతిరేకంగా శక్తివంతమైన కార్యాచరణను వెల్లడించింది. అనేక సమ్మేళనాలు ద్వంద్వ నిరోధక ప్రభావాలను ప్రదర్శించాయి, బహుళ డొమైన్‌లలో బలమైన చికిత్సా సామర్థ్యాన్ని సూచిస్తాయి అని తన పరిశోధనలో తెలిపారు. నిస్సి షరోన్ యొక్క సిద్ధాంత గ్రంథాన్ని అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ముగ్గురు శాస్త్రవేత్తలు నిశితంగా మూల్యాంకనం చేశారు , వీరిలో CSIR-IICT హైదరాబాద్‌లోని సైంటిస్ట్ డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డిబీ సిడ్నీలోని న్యూ సౌత్ వేల్స్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లూక్ హంటర్‌బీ మరియు ఐఐటి రూర్కీలో కెమిస్ట్రీ విభాగ అధిపతి డాక్టర్ రామ కృష్ణ పెద్దింటి ఉన్నారు. ఇది ఆమె పని యొక్క ప్రపంచ విశ్వసనీయతను మరింత నొక్కి చెబుతుంది అని ప్రశంసించారు. “ఈ పరిశోధన తెలివైన, మరింత లక్ష్య చికిత్స వైపు ఒక అడుగు. జీవశాస్త్రపరంగా శక్తివంతమైన మరియు కృత్రిమంగా ఆచరణాత్మకమైన సమ్మేళనాలను అభివృద్ధి చేయడం ద్వారా క్యాన్సర్ మరియు న్యూరోడీజెనరేటివ్ డిసార్డర్స్ అంటే అల్జీమర్స్‌కు వ్యతిరేకంగా పోరాటానికి అర్థవంతంగా దోహదపడటం నా పరిశోధన లక్ష్యం.” అని శ్రీమతి నిస్సి షరోన్ తెలిపారు. ఆమె విజయం వెనుక సైన్స్ విద్య మరియు పరిశోధన పట్ల ఆమెకున్న అచంచలమైన నిబద్ధత మాత్రమే కాకుండా, ఆమె కుటుంబం యొక్క స్థిరమైన మద్దతు, ఆమె దృక్పథాన్ని విశ్వసించిన మార్గదర్శకులు మరియు సైన్స్ పరిశోధన సంస్థల ప్రోత్సాహం కూడా ఉంది అని నిస్సి షరోన్ అన్నారు. తాను సాధించిన విజయం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, ప్రపంచ శాస్త్రీయ పరిశోధనలో పెరుగుతున్న భారతదేశం ఉనికికి ప్రతిబింబం కూడా. తరగతి గదుల్లో యువ మనస్సులను ప్రేరేపిస్తూ ప్రయోగశాలలో సరిహద్దులను దాటడం ద్వారా ఆమె కొనసాగిస్తున్న పని ఒక శక్తివంతమైన కృషి. ఈ పరిశోధనలో ఆమె అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలు ప్రచురించారు. నిస్సి షరోన్ పీ.హెచ్.డి సాధించడం పట్ల కిత్తన్నపేట గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఏషియన్ వాలీబాల్ టోర్నీలో కాంస్య పతకం సాధించిన అట్టాడ చరణ్‌కు ఘన సన్మానం

**కూర్మన్నపాలెం, గాజువాక, జూలై 27, మేజర్‌న్యూస్:** బీ గాజువాక జోన్ 87 వార్డు పరిధిలో గల కణితి కళింగ వీధి రామాలయంలో కళింగ కమ్యూనిటీ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో కణితి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు అట్టాడ చరణ్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన మొదటి టోర్నీలోనే జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి కాంస్య పతకం సాధించి శభాష్ అనిపించాడు. ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు థాయిలాండ్ వేదికగా ప్రతిష్టాత్మక 2వ ఏషియన్ అండర్ -16(మెన్) వాలీబాల్ చాంపియన్‌షిప్ -2025 పోటీలు జరిగాయి. ఇందులో త్రుటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయిన భారత జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన వైజాగ్ క్రీడాతేజం చరణ్ కాంస్య పతకం సాధించాడు. జట్టు విజయంలో కీలకభూమిక వహించిన చరణ్ ప్రతిభను జట్టు యాజమాన్యం, ఇండియన్ వాలీబాల్ ఫెడరేషన్ ప్రసంశించింది. అంతకుముందు ఈ నెల 10వ తేదీ వరకు బెంగళూరు వేదికగా ఎన్.ఎస్.ఎస్.సి. అకాడమీలో జరిగిన శిక్షణా శిబిరాల్లో మంచి క్రమశిక్షణతోపాటు అత్యుత్తమ ఆటతీరుతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. చరణ్ చిన్నప్పటినుంచి అమ్మమ్మ ఇంట్లో పెరిగి విద్యాభ్యాసం ఉక్కు నగరం డి ఏవి స్కూల్ (1 తో 10) చదివి స్కూల్ తరపున వాలీబాల్ ఆటలో పాల్గొని పతకాలు సాధించారు. స్కూల్ యాజమాన్యం, పిటి మల్లేశ్వరరావు ప్రోత్సాహంతో సాయ్ అకాడమీ(స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా)లో సెలెక్ట్ అయి సీట్ సంపాదించి కోచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆటలో మెలుకువలు నేర్చుకొని వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బెంగళూరులో జరిగిన సెలక్షన్లో పాల్గొని ఇండియా టీం లో స్థానం సంపాదించారు. అనంతరం ఈనెల 12వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఏషియా వాలీబాల్ మేన్స్ అండర్ 16 లో పాల్గొని భారత్ కు తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం సాధించారు. కోచ్ సత్యనారాయణ ప్రోత్సాహంతో రాణించగలుగుతున్నానని చెబుతున్నాడు. 2025లో ఢిల్లీలో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్ వాలీబాల్ స్కూల్‌గేమ్స్‌లో కాంస్య పతకం సాధించగా, గత ఏడాది 2024లో జార?ండ్‌లో జరిగిన సీబీఎస్సీ నేషనల్స్‌లో ప్రాతినిధ్యం వహించి సత్తాచాటాడు కణితి నుంచి ఏషియన్ వాలీబాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా కాంస్యం సాధించడం పట్ల క్రీడావర్గాల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఈ కార్యక్రమంలో ప్రగడ శ్రీనివాస్, ప్రగడ శంకర్రావు, గోనప సన్యాసినాయుడు, బొడ్డ సన్యాసిరావు, ప్రగడ అప్పలనాయుడు, బొడ్డ గోవింద, దుగ్గపు దానప్పలు,కె.వి నారాయణ, పూడి శ్రీనివాస్, దుగ్గపు రవి, బొడ్డ సూరిబాబు, ప్రగడ రవి, ప్రగడ గోవిందరాజులు, దాకా సత్తిబాబు, బడ్డ తాతారావు, పి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## ఇనాం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, జులై 27, మేజర్‌న్యూస్:** బోని సహా నియోజకవర్గంలోని ఏడు గ్రామాల్లో నెలకొన్న ఇనాం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆదివారం ఆనందపురం మండలం బోని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతులు ఆ భూములను అమ్ముకునే వీలు లేక.. తాకట్టు పెట్టుకోలేక.. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టైటిల్ డీడ్ ఉన్న మాన్సాస్ కూడా బోని తదితర గ్రామాల్లో భూములను స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతులకు.. మాన్సాస్ కు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపించాల్సిన అవసరముందన్నారు. ఇనాం భూ సమస్య తీవ్రతను ఇప్పటికే ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరుల దృష్టికి తీసుకు వెళ్లానని చెప్పారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మొక్కలు సకాలంలో పంపిణీ చేయండి

### వ్యవసాయ స్థాయి సంఘం సమావేశంలో రైతుల సమస్యలపై గళం విప్పిన జడ్పిటిసి సభ్యుడు బాలయ్య



**చింతపల్లి, జూలై 27, మేజర్‌న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మొక్కలు సకాలంలో పంపిణీ చేయాలని చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం అయిన వ్యవసాయ స్థాయి సంఘం సమావేశంలో పాల్గొన్న ఆయన గిరిజన రైతుల సమస్యల పై గళం విప్పారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలో గిరిజనులు వ్యవసా యంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ విత్తనాలు, ఎరువులు అరకొర గా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఏడాది వరి విత్తనాలు అరకొరగా రావడం వలన రైతులు ఇబ్బం దులు పడ్డారని, దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు రాజ్మా విత్తనాలు పూర్తి స్థాయి లో రైతులందరికీ అందే టట్లు చర్యలు తీసుకోవాలని అల్లూ రి జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింద న్నారు. చింతపల్లి, గూడెం కొత్తవీధీ మండలాలలో రాజ్మా పండించే విస్తీర్ణం ఎక్కువగా ఉందనీ, దానికి సరిపడా విత్తనాలు అందక రైతులు నష్టపోతున్నారని, ఈ ఏడాదయినా గతంలో పంపిణీ చేసిన విత్తనాల కంటే అధికం గా విత్తనాల సరఫరా కు తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై సాను కూలంగా స్పందించిన ఆయన రైతులందరికీ రాజ్మా విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. నాణ్యమైన విత్తనా లు సరఫరా చేసి రైతులకు విత్తనాల పరంగా ఎటు వంటి నష్టం కలగకుండా చూడాలని, అదే క్రమంలో మినుములు, పెసలు, ఉలవ విత్తనాలు కూడా రాయితీ పై అందించాలని కోరానన్నారు. గిరి రైతులు మొక్కలు నాటడానికి ఆసక్తి చూపుతున్నారని, దానికి అను గుణంగా ఉద్యాన, అటవీ శాఖ అధికారులు మొక్కలు సరఫరా చేయవలసిన అవస రం ఎంతైనా ఉందని, ఈ ఏడాది అటవీ శాఖ అధికా రులు పెంచిన నర్సరీలలో మొక్కలు హాట్ కేక్ లా ఎగిరి పోయాయన్నారు. దీనిని బట్టి మొక్కలు పెంచడానికి రైతులు ఎంత ఆసక్తిగా ఉన్నారో అర్థం చేసుకుని అధికారులు ఇప్పటి నుండే తగు ప్రణాళికలు తయారు చేసుకుని వచ్చే ఏడాది లో అధిక సంఖ్యలో మొక్కల సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని, దీని వలన అడవులు పెరిగి పర్యా వరణం కాపాడగలిగిన వారమ వుతామని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింద న్నారు. ఈ సమావేశానికి మూడవ స్థాయి సంఘం అధ్యక్షుడు గిరిబాబు, సభ్యులు దొండా రాంబాబు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారని ఈ సందర్భం గా ఆయన తెలిపారు.

## వైసీపీ నాయకుల ఆస్తులు రక్షణకు సిద్ధమవుతున్న జిల్లా బిజెపి అధ్యక్షుడు

### సొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతున్న తగ్గని జిల్లా అధ్యక్షుడు

**అనకాపల్లి ప్రతినిధి, జులై 27, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం లో ఆస్తులు కూడబెట్టిన వైసీపీ నాయకుల ఆస్తుల రక్షణకు వారినే తమ పార్టీలోకి చేర్చుకునేందుకు సిద్ధపడుతున్నారు జిల్లా బిజెపి అధ్యక్షులు . జిల్లా బిజెపి అధ్యక్షుడిగా రెండోసారి నియామకమైన పరమేశ్వరరావు తీరుపై సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి ఉన్న, పలువురు బిజెపి పెద్దల మాటకు విలువిచ్చి రెండోసారి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తే పార్టీ కి సేవలు మాని కొందరు ఆస్తులు సంపాదించిన వైసీపీ నాయకులను బిజెపి పార్టీలో చేర్చుకోవడానికి తన ప్రయత్నాలు తాను చేస్తుండడంతో బీజేపీ పార్టీలోని వారే పలువురు ఆయన తీరును వ్యతిరేకిస్తున్నారు. అయితే జిల్లా అధ్యక్షుడు తీరుపై నిరసనగా బహిరంగంగా తమ గళం వినిపించేందుకు కొందరు బిజెపి నాయకులు సిద్దమయ్యారు. జిల్లాలో బిజెపిని బలోపేతం చేయాల్సిన జిల్లా అధ్యక్షుడు కొందరు వైసిపి నాయకులు ఆస్తులు కాపాడేందుకు వారిని పార్టీలో చేర్చుకునేందుకు సిద్ధమవడంతో వీరిపై తేల్చుకోవడానికి జిల్లాలో సీనియర్ బిజెపి నాయకులు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. బిజెపి పార్టీలో అనేక నియమ నిబంధనలను ఉన్న వీటన్నిటి కాదని తన ఇష్టం వచ్చినట్లు తన పార్టీ తన ఇష్టం అంటూ సిద్ధమవుతున్న పరమేశ్వరరావు పై రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ఇప్పటికే పలువురు ఫిర్యాదులను సిద్ధం చేశారు. క్రమశిక్షణకు మారుపేరైన భారతీయ జనతా పార్టీలో నాయకులను గాని, సభ్యులను గాని చేర్చుకునే సమయంలో జిల్లా స్థాయిలో ముఖ్య నాయకులు అందరి అభిప్రాయంతోనే చేయాల్సిన కార్యక్రమాలను పరమేశ్వరరావు ఏకపక్షంగా చేయడంపై ఆ పార్టీలోనే ఆయన వ్యవహార శైలి పై గుసగుసలు వినిపిస్తున్నాయి .ఇప్పటికైనా అధిష్టానం అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న వ్యవహారాలపై దృష్టి సారించి నీతి నిజాయితీలకు మారుపేరుగా బిజెపి పార్టీని తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

## మల్లాది శ్రీకాంత్‌కి ఏయూ డాక్టరేట్




**విశాఖపట్నం, జూలై 27, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం పరిశోధక విద్యార్థి మల్లాది శ్రీకాంత్ కి ఏయూ డాక్టరేట్ లభించింది. 'ఉద్యోగి జీవిత చక్ర నిర్వహణ మరియు సంస్థ పనితీరుపై దాని ప్రభావం' అనే అంశంపైన ప్రొఫెసర్ పుట్టపల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిపిన పరిశోధనకు గాను ఆయన ఈ డాక్టరేట్ పొందారు. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ని పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. మల్లాది శ్రీకాంత్ 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంహెచ్ఆర్ఎం విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. మల్లాది శ్రీకాంత్ 1992లో గ్రాడ్యుయేషన్ అయ్యాక, 1993 నుండి డాక్టర్ రెడ్డీస్ లో ఉద్యోగం పొందారు. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్‌లో గత 31 సంవత్సరాల నుంచి పనిచేయుచున్నారు. ప్రస్తుతం డాక్టర్ రెడ్డీస్ కార్పొరేట్ కార్యాలయంలో లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.